# పేదల కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క 16లో




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు


శుక్రవారం 13, జూన్ 2025 16 పేజీలు











# రెవెన్యూ తోటలో... అక్రమాలకి బాట...

2లో..

- బేరసారాలన్నీ ఆయన కనుసన్నలలోనే
- ఆ మీసేవ... అక్రమాలకి తోవ
- అక్రమ దస్త్రాల సృష్టిలో దేవేంద్రుడి మాయాజాలం
- వైట్ కాలర్ దళారులతో ఏజెన్సీ చట్టాలకు ఎసరు
- అక్రమ పట్టాలకు అడ్డాగా ఆ రెవెన్యూ కార్యాలయం





































ఆ తహశీల్దార్ కార్యాలయం అడ్డాగా రెవెన్యూ శాఖ ఉద్యోగులు మండలంలోని కొందరు గిరిజనేతరులకు పట్టా చేసేందుకు ఎకరాకు రూ 50 వేల రూపాయలు పైగా వసూలు చేస్తున్న విషయం జిల్లా వ్యాప్తంగా చర్చంశనియ మవుతుంది. ఈ నయా భూ దందా గడచిన ఆగస్టు నెల 2024 నుండి ఆ రెవెన్యూ కార్యాలయంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగు తోందనే ఆరోపణలు ఉన్నాయి. 1/70, ఎల్‌టిఆర్ వంటి గిరిజన చట్టాలను బూచిగా చూపుతూ మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసే క్రమం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే తతంగం మొత్తాన్ని తామే చూసుకుంటామని స్థానిక అధికారుల ద్వారా పట్టా పుస్తకాలు చేయిస్తామని చెబుతూ దళారులుగా పేరుగాంచిన కొందరు వ్యక్తులు కార్యాలయంలోని ఆ అధికారితో కుమ్మక్కై గత కొన్ని నెలలుగా ఈ దందాను కొనసాగిస్తున్నట్టు బహిరంగ ఆరోపణలే ఉన్నాయి.

*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :*

### ఆ మీసేవ... అక్రమాలకి తోవ

### అక్రమ దస్త్రాల సృష్టిలో దేవేంద్రుడి మాయాజాలం

### వైట్ కాలర్ దళారులతో ఏజెన్సీ చట్టాలకు ఎసరు

### అక్రమ పట్టాలకు అడ్డాగా ఆ రెవెన్యూ కార్యాలయం

# రెవెన్యూ తోటలో... అక్రమాలకి బాట...

## బేరసారాలన్నీ ఆయన కనుసన్నలలోనే

### వైట్ కాలర్ దళారులతో ఏజెన్సీ చట్టాలకు ఎసరు...

పైరవీలు, అక్రమ సంపాదనే జీవనాధారంగా ఎంచుకున్న ఈ వైట్ కాలర్ దళారులు ఇప్పటికే ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా వందలాది ఎకరాలకు అక్రమంగా పట్టాలు చేయించి కోట్ల రూపాయలు దండుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. మీ భూమి ఏజెన్సీ ప్రాంతంలోకి వస్తుందని 1/70, ఎల్ టి ఆర్( భూ బదలాయింపు) చట్టం అమల్లో ఉన్నందున ఏజెన్సీలోని గిరిజనేతరుల భూములకు,పట్టాలు చేయడం చెల్లదని,ఎలాంటి చేర్పులు మార్పులు కుదరదని పైకి నీతి మాటలు చెప్పే ఈ రెవెన్యూ శాఖ అధికారి గత కొంతకాలంగా రెవిన్యూ చట్టాలు,1/70 చట్టాల నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ ధనార్జననే ధ్యేయంగా పెట్టుకుని ఓ దళారి సహకారంతో అక్రమ దందాకు తెరలేపినట్లు తెలుస్తోంది.1950కి ముందు నుంచి ఇప్పటివరకు పట్టా ఉన్నటువంటి గిరిజనేతర్ల భూములను వారసత్వం ద్వారా వారి కుటుంబీకుల పేరు మీదికి మార్చడం మాత్రమే కుదురుతుంది అని చెప్పే రెవిన్యూ అధికారులు, ఆయా భూములను వేరొక గిరిజనేతరుల పేరు మీదికి మార్చడం,ఇప్పటికే ప్రభుత్వ భూములను కబ్జా చేసి సాగు చేసుకుంటున్నా వారికి, చెరువు శిఖం భూములను సాగు చేసుకునే వారి పేరిట పట్టాలు చేసేందుకు ఎకరాకు 50 వేల రూపాయలు పైగా దండుకుంటు అక్రమంగా పట్టాలు చేస్తున్నారని బాహాటంగా ఆదివాసీ సంఘాలు, ప్రజా సంఘాల నేతలు అధికారుల తీరును విమర్శించినా వారికి చీమకుట్టినట్టు కూడా లేదు. ఈ కార్యాలయంలో గతంలో నేర చరిత్ర కలిగిన మీసేవ నిర్వాహకులే ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని విశ్వసనీయంగా తెలుస్తుంది.

### రెవెన్యూ శాఖలో ఆ ఇద్దరే కీలకం...

రెవిన్యూ శాఖ కార్యాలయంలోని ఇద్దరు వ్యక్తుల కనుసన్నల్లో ఈ దందా తతంగమంతా కొనసాగుతున్నట్లు సమాచారం. రెవెన్యూ నిబంధనల మేరకు ఎవరికైనా స్లాట్ బుక్ చేసుకున్న వారికి పట్టా చేయాలంటే కింది స్థాయి రెవిన్యూ అధికారులు పూర్తి విచారణ చేసిన తర్వాత వారి నివేదిక ఆధారంగా పట్టా చేయాలనే నిబంధనలు ఉన్నాయి. కానీ ఇక్కడ కార్యాలయంలో అలాంటి నిబంధనలు ఉల్లంఘించి దళారులతో చేతులు కలిపిన ఆ ఇద్దరు నిబంధనలకు విరుద్ధంగా పట్టాల బేరాలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని అదే కార్యాలయంలో గుసగుసలు వినపడడం కొసమెరుపు.విచారణ జరిపిస్తే అవినీతి దందా బట్టబయలుతాసిల్దార్ కార్యాలయం అడ్డాగా జరుగుతున్న అక్రమ పట్టాల దందా పై ఉన్న స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విచారణ జరిపిస్తే అవినీతి దండం బట్ట బయలు అయ్యే అవకాశం లేకపోలేదు.2024 ఆగస్టు నుంచి జూన్ 2025 వరకు ఎంతమంది రైతులకు పట్టాదార్ పాసు పుస్తకాపట్టా మార్పిడి కోసం స్లాట్ బుక్ చేసుకున్నారు, ఎంతమందికి పట్టా చేశారు,ఏ నిబంధనల మేరకు చేశారనే విషయంపై క్షుణ్ణంగా విచారణ జరిపిస్తే అవినీతి అధికారుల అక్రమ పట్టాల చిట్టా బట్టబయలు అవుతుందని,రెవిన్యూ శాఖలోని అక్రమ పట్టాల చిట్టా లోగోట్టు అంత దేవేంద్రునికే ఎరుకా అని ప్రజలు అంటున్నారు.

## బాల కార్మికులను పనిలో చేర్చుకున్న వారిపై కఠిన శిక్ష లు..

### ప్రధాన న్యాయమూర్తి పట్టాభి రామారావు

*ప్రభాతవార్త సుబేదారి:*

గురువారం రోజు ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్స వం సందర్భంగా హన్మకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ కే.పట్టాభి రామారావు జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ బాల కార్మికులను పనిలో పెట్టుకోకూడదని, ఎవరైనా పనిలో పెట్టుకుంటే శిక్షార్హులు అవుతారని పేర్కొన్నారు. బాల కార్మికులు అంటే 14 సంవత్స రాల వరకు వున్నా బాల బాలికలు అని పేర్కొన్నారు. బాలకార్మికులూ ఎవరైనా కనబడితే దగ్గరలోని సామజిక, సహాయ సంస్థలకు సమాచారం అందించండి లేదా జిల్లా న్యాయసేవాధికార సంస్థకి సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అస్సి స్టెంట్ కమీషనర్ అఫ్ లేబర్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు ప్రభుత్వ న్యాయవాది, కాకతీయ యూనివర్సి టీ ఎగ్జిక్యూటివ్ కౌన్సి ల్ మెంబెర్, డైరెక్టర్‌సీలీలీ విబివీ, శీ.।. ఆఫ్ అంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ , హనుమకొండ మరియు కార్యదర్శిజిల్లా న్యాయ సేవాధికార సంస్థ, పాల్గొన్నారు.

## అనుమతి లేని షాహిన్ హై స్కూల్ నీ సీజ్ చేయాలి.

### ఏ. ఐ. ఎఫ్. డి. ఎస్, ఏ.ఐ.ఎస్.బి , ఏ.ఐ.ఎస్ ఫ్ . ఎస్.ఎఫ్. ఐ,.విద్యార్థి సంఘాల నేతల డిమాండ్

*జూన్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

షహీన్ హై స్కూల్ ని సీజ్ చేసి యాజమాన్యంపై చట్టరీత్యా క్రిమి కేసు నమోదు చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఎల్బీనగర్ ప్రాంతంలో ఉన్నటువంటి షహీన్ హై స్కూల్ ముందు ధర్నా నిర్వహించి స్కూల్ బోర్డులు హోల్డింగ్స్ ఫ్లెక్సీలు తీసి కాలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ అనుమతి లేకుండా ప్రజలకు మభ్యపెడుతూ నగర నడిబొడ్డున షాహిన్ హై స్కూల్ పేరుతో అనుమతి లేకుండా స్కూల్ ను స్థాపించి లక్షల రూపాయల ఫీజులు దోచుకుంటున్న విద్యాశాఖ అధికారులు చూసి చూడకుండా వివరిస్తూ షాహిన్ హై స్కూల్ యాజమాన్యానికి పరోక్షంగా సహకరిస్తున్నారని వారు ఆరోపించారు. తక్షణమే అనుమతి లేకుండా స్థాపించిన ఈ పాఠశాలను సీజ్ చేయాలని , అనుమతి లేని ఈ షాహిన్ హై స్కూల్లో విద్యార్థులు అడ్మిషన్ తీసుకొని మోసపోవద్దని వారు విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలోఏ ఐ స్ బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్, నవీద్. ఏ ఐ ఎస్ ఫ్ జిల్లా కార్యదర్శి శరత్, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి రోహిత్ ప్ర ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ హరీష్తదితరులు పాల్గొన్నారు

## సుబేదారి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం రంజిత్ కుమార్

*ప్రభాతవార్త సుబేదా:*

రిగురువారం రోజు ఉదయం నూతనంగా సుబేదారి ఎస్ హెచ్ ఓ గా ఎం రంజిత్ కుమార్ బాధ్యతలను సత్యనారాయణ రెడ్డి నుండి స్వీకరించారు ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ రెడ్డి తో పాటు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయలీ

### ఈనెల 14న జరిగే ర్యాలీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ను ఆహ్వానించిన వామపక్ష నేతలు

**జూన్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**
ఆపరేషన్ కగార్ నునిలిపివేయాలని మావోయిస్టులతో శాంతిన చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 14వ తేదీన వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్



నుండి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించబడుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులుమాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పాల్గొనాలని ఆ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ఆయనను కలిసి కోరారు.ప్రస్తుతం మధ్యభారతంలో జరుగుతున్న ఆపరేషన్ కగార్ ద్వారా ఆదివాసీలు మావోయిస్టులను ఎన్కౌంటర్ పేరున చంపి వేస్తున్నారని సంవత్సర కాలంలో ఇప్పటికే 500 మంది పైగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చంపించిందని దీనిని నిలిపేయాలని కార్యక్రమం చేస్తున్నామని వారు తెలిపారు. అలాగే మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినప్పటికీ కేంద్రం ఉలుకు పలుకు లేకుండా ఉందని వారన్నారు . వరంగల్ లో కార్యక్రమం ఉంటుంది అని దీనిని జయప్రదం చేయుటకు ఆయనను ఆహ్వానించామని వారు తెలిపారు.కొండా మురళీధర్ రావుని కలిసిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, న్యూ డెమోక్రసీ పార్టీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు, భారత్ బచావో నాయకులు ఎం. వెంగల్ రెడ్డి, ఓం బ్రహ్మం, రాజ్, మహమ్మద్ తదితరులు ఉన్నారు.

## యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యంప్రముఖ యోగా గురువు పోషాల శ్రీనివాస్

**జూన్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**
ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయము ఆధ్వర్యంలో హన్మకొండ విజయ టాకీస్ రోడ్డు లోని శ్రీ సద్గురు శివానంద వేద మండపం లో జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ ని రాజయోగిని బ్రహ్మకుమారిలు సవిత, విమల, శ్రీదేవి లు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సుమారు 157 గ్రామాలలో ఉచిత యోగ శిక్షణ శిబిరాలను నిర్వహిస్తూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిస్తున్నానని తెలియజేస్తూ భారతదేశంలో పుట్టిన యోగ నేడు విశ్వవ్యాప్తం కావడం చాలా ఆనందంగా ఉందని, ఇలాంటి యోగాను భారతీయులందరూ తమ యొక్క నిత్యజీవితంలో భాగం చేసుకుని ఉదయం మరియు సాయంత్రం 30 నిమిషాల పాటు చేయగలిగితే దీర్ఘకాలిక రుగ్మతలైన బిపి, షుగర్, అల్సర్, అస్తమా, థైరాయిడ్, నిద్రలేమి తగ్గుతాయని తెలియజేశారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక శారీరక , ప్రశాంతత లభిస్తుందని... ధ్యానం చేయటం వల్ల విద్యార్థినీ విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెంపొందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు జితేందర్ , ప్రముఖ డాక్టర్లు ప్రమీల దేవి, వంశీకృష్ణ, ప్రవీణ్ కుమార్, వశిష్ట మరియు అధిక సంఖ్యలో బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.



## ఏడీసీపీ రాయల ప్రభాకర్‌రావుకు సన్మానం

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 12 ప్రభాతవార్త :**
రాయల ప్రభాకర్‌రావు అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ లాండ్ ఆర్డర్ అండ్ ట్రాఫిక్ వరంగల్ కమిషనరేట్‌గా పదవి బాధ్యతలు చేపట్టినందుకు గాను యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసుటికల్ సైన్స్ ఆచార్య గాదే సమ్మయ్య డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ కాకతీయ



యూనివర్సిటీ, పోలీస్‌హెడ్ క్వాటర్స్ హన్మకొండలో పుష్పగుచ్ఛముతో శాలువతో బుద్ధుని చిత్రపటంతో సన్మానించి అభినందనలు తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ పూర్వవిద్యార్థి అయినటువంటి ప్రభాకర్‌రావు అడిషనల్ డిప్యూటీ కమిషన్ ఆఫ్ పోలీస్ లా అండ్ ఆర్డర్ అండ్ ట్రాఫిక్ వరంగల్ కమిషన్‌రేట్‌గా రావడం కాకతీయ యూనివర్సిటీకి ఎంతో గర్వకారణం అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో ఎం.ఏ. చదువుతున్న 1991రోజులలో సబ్ ఇన్స్పెక్టర్‌గా ఎంపికయ్యారని, ఉమ్మడి జిల్లా వరంగల్‌లో ముఖ్యంగా మట్టెవాడ పోలిస్టేషన్లో ఎక్కువ కాలం పనిచేశారని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థుల యొక్క తలరాతలు విద్యార్థులపైనే ఆధారపడి ఉంటాయని, తలరాతలు నమ్ముకుంటూ కష్టపడి చదవకపోతే మనం ముందుకెళ్లలేము అని, మనం ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యొక్క విద్య విధానమును మాత్రమే నమ్ముకోవాల న్నారు. విద్యవిధానం ద్వారా మనము దేనినైనా సాధించవచ్చు ఆ విద్యనే మన యొక్క తలరాతలను మార్చుతుందని, ప్రతిమనిషి సైంటిఫిక్‌గా ఎదగాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, ప్రభాకర్ రావు ఆచార్య గాదె సమ్మయ్య డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీతో పంచుకున్నారు.

## యూనివర్సిటీ మహిళా పిజి కళాశాలలో శిక్షణ తరగతులు

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 12 ప్రభాతవార్త :**
విశ్వవిద్యాలయ మహిళా కళాశాలలోని విద్యార్థులకు కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగఅవకాశాలు కల్పించేందుకు మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో ఏడు రోజులపాటు శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ తరగతులను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. ఎస్.జ్యోతి అధ్యక్షతన ఈనెల 5వ తేదీన ప్రారంభించి గురువారం ముగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ శిక్షణ తరగతుల ద్వారా నైపుణ్యం పెంచుకోవాలని, ఉద్యోగ అవకాశాలను పొందాలని, ఎవరికాళ్ళ పైన వాళ్ళు నిలబడాలని, ముఖ్యంగా మహిళలకు ఆర్థిక స్థిరత్వం అనేది చాలా ముఖ్యమని సూచించారు. త్వరలో కళాశాలలో ప్రాంగణ నియామకాలను కూడా నిర్వహిస్తామని, కావున విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్లేస్మెంట్ ఇంచార్జ్ డాక్టర్. కె.భాగ్యలక్ష్మి తెలిపారు. ఎంబీఏ, ఎంసీఏ ,ఎంఎస్సీ కంప్యూటర్స్ ద్వితీయ సంవత్సరం పూర్తయిన సుమారు 30మంది విద్యార్థులకు మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు కె.విక్రమ్ ఎల్.రాకేష్ లాంగ్వేజ్, కమ్యూనికేషన్ స్కిల్స్, మాక్ ఇంటర్వ్యూ, డెసిషన్ మేకింగ్ స్కిల్స్, రెస్యూమే రైటింగ్ మొదలైన వాటిపై శిక్షణా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించారు.




## నేరాలు-దారుణాలు

## పిడుగుపాటుకు బర్రె మృతి

**బచ్చన్నపేట, జూన్ 12 ప్రభాతవార్త :**



గురువారం కురిసిన భారీ వర్షానికి పిడుగుపడి బర్రె మృతిచెందిన సంఘటన బచ్చన్నపేట మండలకేంద్రంలో చోటుచేసుకుంది. బచ్చన్నపేట గ్రామానికి చెందిన ఐలోని ఎల్లారెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్ద పిడుగుపడి సుమారు 70వేల విలువగల బర్రె మృతిచెందింది. దీంతో రైతు ఎల్లారెడ్డి విలపిస్తూ తనకు ప్రభుత్వ పరంగా ఏదైనా సహాయం చేయాలని అధికారులను కోరారు.

## దొంగకు జైలుశిక్ష

**గూడూరు, జూన్ 12, ప్రభాతవార్త**
గూడూరులోని గణేష్ వైన్స్‌లో దొంగతనం చేసిన కేసులో నిందితుడైన వ్యక్తికి మహబూబాబాద్ కోర్టు జైలు శిక్ష విధించింది. వివరాలిలా ఉన్నాయి. గూడూరులోని గణేష్ వైన్స్‌లో జరిగిన చోరీ సంఘటనపై గత సంవత్సరం ఆగస్టు 26న కేసు నమోదు చేసి విచారణ చేపట్టి దొంగను గుర్తించి కోర్టులో హాజరు పరచడం జరిగిందని ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు సదరు నిందితుడు ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు నార్త్‌లో నివాసముంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరుకు చెందిన రమేష్ బిస్త్ కు మహబూబాబాద్ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఆరు నెలల పది రోజులు జైలు శిక్ష విధిస్తూ గురువారం తీర్పు వెలువరించారని ఎస్ఐ తెలిపారు.

## వేంకటేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాల సందడి

**కేసముద్రం, జూన్ 12, ప్రభాతవార్త**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురంలో శ్రీభూనీలా సమేత వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 13 నుండి ప్రారంభిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఓలం మురళి తెలిపారు. నాలుగు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు గుడిని అందంగా అలంకరించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అభిషేక కార్యక్రమాలతో ఈ వేడుకలు ప్రారంభమవుతాయని, 14న హోమాలు, ధ్వజారోహణం, 15న స్వామివారి కళ్యాణోత్సవం, మహా అన్నప్రసాద వితరణ, ఊరేగింపు వేడుక ఉంటుందని తెలిపారు. అదేవిధంగా 16న చక్రస్నానం, శ్రీపుష్పయాగం, హోమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయని, భక్తులు ఈ వేడుకలకు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో కోషాధికారి కొయ్యగూరి యాకుబ్‌రెడ్డి, కమిటీ భాధ్యులు అంబటి మహేందర్‌రెడ్డి, బాణాల నాగరాజు పాల్గొన్నారు.

## తాళ్లపూసపల్లి పాఠశాలలో పునఃప్రారంభ వేడుక

**కేసముద్రం, జూన్ 12, ప్రభాతవార్త**
మండలంలోని తాళ్లపూసపల్లి జెడ్పీ హైస్కూల్‌లో పాఠశాల పునఃప్రారంభ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. పాఠశాలకు విచ్చేసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఎంపిడిఓ క్రాంతి హాజరు కాగా హెచ్‌ఎం కోట కనకయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఇతర అధికారులు, గ్రామ ప్రముఖులను కూడా పూలతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడిఓ క్రాంతి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందజేసి పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్ పంపిణి చేసారు. అనంతరం



ఎంపిడిఓను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆప్ కమిటీ చైర్మన్ నరేటి మల్లేశ్వరి, నరేటి కొమురయ్య, కందుకూరి దాసు, మాజీ ఎస్ఎంసి దుస్స సుధాకర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కాటారం వార్త

# దరఖాస్తుల స్వీకరణ సజావుగా జరిగేలా చూడాలి

**-కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్**

**-కాటారం రెవెన్యూ సదస్సు సందర్శన**

*కాటారం, జూన్ 12, (ప్రభాతవార్త)*

దరఖాస్తుల స్వీకరణ, క్రమబద్ధీకరణ, ఎంట్రీలు సజావుగా జరిగేలా చూడాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆదేశించారు. గురువారం కాటారం రైతువేదికలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజుతో కలిసి సందర్శించారు. రైతులతో మాట్లాడి సంబంధిత రిజిష్టర్లు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆన్‌లైన్‌లో దరఖాస్తులను నమోదు చేయాలని, రోజువారి నివేదికను సకాలంలో అందజేయాలని ఆదేశించారు. అలాగే వివిధ పనులకు సిబ్బంది కేటాయింపు గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**-రెవెన్యూ సదస్సులలో 543దరఖాస్తుల స్వీకరణ**



కాటారం మండలకేంద్రంలోని కాటారం రైతువేదికలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో కాటారం 397, జాదరావుపేటలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో 146 మొత్తం కలిపి 543దరఖాస్తులు వచ్చినట్లు కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు తెలిపారు. ఈసందర్భంగా తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ..భూ భారతి రెవెన్యూ సదస్సులను మండలంలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు గాను భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, కావున సంబంధిత గ్రామాల ప్రజలు, రైతులు ఇట్టి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ మార్క రామ్ మోహన్ గౌడ్, గిర్దావర్ వెంకన్న, భూ భారతి మండల కో-ఆర్డినేటర్ కొట్టె శ్రీహరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రయాణం ప్రాణ సంకటం

**-ఇరువైపుల రోడ్డును కమ్మేసిన చెట్లు**

*మహాముత్తారం, జూన్ 12, (ప్రభాతవార్త)*



ఇరువైపుల రోడ్డును చెట్లు వంగి కమ్మేయడంతో ఆ రోడ్డున వెళ్లే ప్రయాణికుల ప్రయాణం ప్రాణ సంకటంగా మారిపోయింది. వివరాల్లోకి వెళితే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని మహబూబ్‌పల్లి-పోలారం మధ్య గల రోడ్డుకు ఇరువైపులా చెట్లు కమ్మేయడంతో ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారు. అటువైపు వెళ్తున్న ఎవరూ పట్టించుకోకపోవడంతో గత కొన్ని రోజులుగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం చోటుచేసుకుంటే బాధ్యులెవరని ప్రయాణికులు, మండల వాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత యంత్రాంగం మేలుకొని తక్షణమే రోడ్డు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లను తొలగింపజేపించి రోడ్డు మార్గాన్ని తీర్చిదిద్దాలని మహాముత్తారం మండల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్గి ఉండాలి

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక**

**-ఇబ్రహీంపల్లిలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం**

*కాటారం, జూన్ 12, (ప్రభాతవార్త)*

కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఉపకేంద్రం చింతకాని, ఇబ్రహీంపల్లిలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మౌనిక ఆదేశాల మేరకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించి, ప్రజలకు ఆరోగ్య పరీక్షలు మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామంలో డ్రైడే చేయడం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి శుక్రవారం మంగళవారము డ్రైడేలు చేసుకోవాలని తెలియజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. జ్వరము అని తెలియగానే ఆశా కార్యకర్తలు గాని, ఆరోగ్య కార్యకర్తలను గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలన్నారు. జ్వరానికి సంబంధించిన అన్ని రక్త పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయబడతాయన్నారు. కావున ప్రజలు ఇట్టి సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఉచిత ఆరోగ్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ గీతా, మహిళా హెల్త్ సూపర్వైజర్ సరళ, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్ఎం సిహెచ్.సరోజన, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గోదావరిలో వ్యక్తి మృతదేహం లభ్యం

**-ఖాసీంపల్లికి చెందిన నల్లపూరి నరేష్‌గా గుర్తింపు**

*కాళేశ్వరం, జూన్ 12, (ప్రభాతవార్త)*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గోదావరి నదిలో మృతదేహం ఉందనే సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. దీంతో చుట్టు పక్కల గల పోలీస్ స్టేషన్‌లకు సమాచారం అందించగా భూపాలపల్లి కాసీంపల్లికి చెందిన నల్లపూరి నరేష్(58)గా పోలీసులు గుర్తించారు. జూన్ 10న మంగళవారం ఉదయం 8గంటలకు ఇంటి నుండి బయలుదేరి వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలలో, బంధువుల ఇండ్లలో వెతికినా సమాచారం తెలియకనోవడంతో భూపాలపల్లి పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయినట్లు వెల్లడించారు. కాగా గురువారం ఉదయం 7గంటలకు కాళేశ్వరం గోదావరి నదిలో ఒక శవం ఉందని కాళేశ్వరం పోలీసులకు సమాచారం అందగా అట్టి సమాచారాన్ని మృతుని కుమారుడైన వెంకటేష్‌రి అందించగా శవాన్ని గుర్తుపట్టడంతో పోలీసులు ధృవీకరించారు. ఈమేరకు కాళేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పిల్లల భవిష్యత్ అంగన్‌వాడీ విద్యతోనే

**-అల్లీపూర్ అంగన్‌వాడీ టీచర్ శ్రీలత రెడ్డి**

*కాటారం, జూన్ 12, (ప్రభాతవార్త)*



పిల్లల భవిష్యత్ అంగన్‌వాడీ విద్యతోనే సాధ్యపడుతుందని అల్లీపూర్ అంగన్‌వాడీ టీచర్ ఎం.శ్రీలత రెడ్డి తెలిపారు. గురువారం అల్లీపూర్‌లో బడి బాట కార్యక్రమం ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించడం జరుగుతుందని, పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం రెండున్నర సంవత్సరాల నుండి 5సంవత్సరాల లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని అన్నారు. మంచి పోషకాల ఆహారాన్ని అందించే విధంగా అంగన్‌వాడీ కేంద్రాలు తోడ్పడుతున్నాయన్నారు. కావున ప్రతి చిన్నారిని అంగన్‌వాడీలో చేర్పించాలని అంతేకాని వారికి ఒత్తిడికి గురయ్యే విధంగా వారి బాల్య జీవితాన్ని హరించకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వారితో పాటు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ హెల్పర్ మణిమాల, అంగన్‌వాడీ లబ్దిదారులు, కారోబర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లల అభివృద్ధికి తోడ్పడుతాయి

**-ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వీణ**

**-గంగారంలో అమ్మ మాట - అంగన్‌వాడీ బాట**

*కాటారం, జూన్ 12, (ప్రభాతవార్త)*



అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లల అభివృద్ధికి దోహదపడతాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వీణ అన్నారు. గురువారం కాటారం మండలంలోని గంగారం అంగన్‌వాడీ కేంద్రాల్లో మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్‌వాడీ బాట ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంగన్‌వాడీలో పిల్లలు స్వేచ్ఛగా నేర్చుకునేందుకు గాను రంగురంగుల బొమ్మలు, పుస్తకాలు, ఆట వస్తువులు ఉంటాయన్నారు. కావున ప్రతి ఒక్కరు రెండున్నర సంవత్సరాల నుండి 5సంవత్సరాల లోపు వారిని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ సిహెచ్.సులోచన, ఎస్.పుష్పలత, పి.సునీత, హైస్కూల్, ప్రైమరీ స్కూల్ టీచర్స్, ఏఎన్ఎం, ఆశాలు, అంగన్‌వాడీ హెల్పర్‌లు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## లబ్దిదారుల వద్దకే చెక్కుల పంపిణీ

**-కళ్యాణ లక్ష్మీ, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

*కాటారం, జూన్ 12, (ప్రభాతవార్త)*

లబ్దిదారుల వద్దకే కళ్యాణలక్ష్మీ, సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం కాటారం, మల్హర్‌రావు మండలాల్లో మంత్రి శ్రీధర్‌బాబు వ్యక్తిగత ప్రభుత్వ సహాయకులు లబ్దిదారులకు అందజేశారు. కాటారం మండలంలో 84కళ్యాణ లక్ష్మీ, 32సిఎంఆర్ఎఫ్ చెక్కులు అదేవిధంగా మల్హర్‌రావు మండలానికి 41కళ్యాణలక్ష్మీ, 19సిఎంఆర్ఎఫ్ చెక్కులు మొత్తం కోటి 42లక్షల విలువ చేసే చెక్కులను మంత్రి శ్రీధర్‌బాబు మంజూరు చేయించినట్లు తెలిపారు. కాటారం మండలంలోని గారేపల్లి, కొత్తపల్లి, శంకరాంపల్లి, ధన్వాడ, గంగారం, ఆదివారంపేట, దామరకుంట, చింతకాని, మల్హర్‌రావు మండలం తాడిచర్ల, ఎడ్లపల్లి, కొండంపేట, కొయ్యూరు, వల్లెంకుంట, మల్లారం గ్రామాలకు చెందిన లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు.



# విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎంపీ డా. కడియం కావ్య

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 12 :*

స్థానిక న్యూ శాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరైవిద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష ్యమని,విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ, నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే పాఠశాలను ప్రారంభమైన మొదటి రోజునే విద్యార్థుల చేతికి పాఠ్య పుస్తకాలు,నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేయడం జరిగిందన్నారు.ఇటీవల వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని డీఈవోలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాల సమస్యల పట్ల సుదీర్ఘంగా చర్చించినట్లు ఎంపీ తెలిపారు.గతంలో తాను కడియం ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేసినట్లు గుర్తు చేస్తూ, నేడు ఎంపీగా మళ్ళీ పుస్తకాలు అందజేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావి స్తోందని, అందులో భాగంగా ప్రైవేటు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిది ద్దుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, నాణ్యతతో కూడిన విద్యను అందిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య మాట్లాడుతూ పాఠశాల పునః ప్రారంభ రోజున పూర్తిస్థాయి ఏకరూప దుస్తులతో విద్యార్థులు కావడం అభినందనీయం అన్నారు. అలాగే, 30 పైగా విద్యార్థులను ఇదే ఆవరణలో కల ఉన్నత పాఠశాల, ఆరవ తరగతిలో జాయిన్ చేసామని తెలిపారు. విద్యార్థులను ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, డీ ఈ ఓ వాసంతి, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, ఎండాకాలంలో మొక్కలు నాటించి, సంరక్షి ంచడానికి సూచనలు చేసిన ఉఫెప్ అధ్యక్ష కార్యదర్శులు, దాతలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ....జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్త సుబేదారి:*

సమాజంలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడంలో ఆపదమిత్ర వాలంటీర్లు ముందుండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ లో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో 12 రోజులపాటు నిర్వహించిన ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ తమ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో ఆపదమిత్ర వాలంటీర్లు ఏవైనా అనుకోని విపత్తులు, ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే అధికారులకు సమాచారం అందించాలన్నారు. వాలంటీర్లు ఎంతోమంది జీవితాలను మార్చగలరని నమ్మకం ఉందన్నారు. ప్రకృతి విపత్తులే కాదూ రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులకు సహాయం చేయడంలోనూ వాలంటీర్లు ముందుండాలన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లు సమాజానికి ఉత్తమ సేవలు అందిస్తారనే నమ్మకం ఉందన్నారు. ప్రకృతి విపత్తులు, ఆపద సమయాల్లో కాపాడటం, సహాయం చేయడం గురించి శిక్షణలో నేర్చుకున్న అంశాలను పదిమందికి నేర్పించాలన్నారు. ప్రజల్లో పాముకాటు, కుక్క కాటు గురించి కూడా చుట్టుపక్కల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత మండల పరిధిలో ఉన్న ఆపదమిత్ర వాలంటీర్ల వివరాలను స్థానిక అధికారులకు అందజేస్తామన్నారు. వాలంటీర్లు బాధ్యతతో సేవలందించాలన్నారు. ఆపదమిత్ర వాలంటీరుగా శిక్షణ పొందిన బాలికలు, మహిళలకు ఈత నేర్చుకోవడానికి స్విమ్మింగ్ పూల్ లో శిక్షణ ఇప్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లకు ప్రమాద బీమా చేయిస్తామన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లు సమాజానికి మంచి చేశారనే పేరును తెచ్చుకోవాలన్నారు. 12 రోజులపాటు హనుమకొండ, పరకాల డివిజన్లలోవిజయవంతంగా నిర్వహించినందుకు అగ్నిమాపక, నెహ్రూ యువ కేంద్ర, ఇతర అధికారులకు అభినందనలు తెలియజేశారు. జిల్లా అగ్నిమాపక అధికారి నాగరాజు మాట్లాడుతూ మడికొండలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో 126 మంది, పరకాలలో 131 మంది వాలంటీర్లకు 12 రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వాలంటీర్లకు విపత్తుల సమయంలో ఎలా స్పందించాలి, మెడికల్ పరంగా ఏ విధంగా సేవలందించాలనే అంశాలపై శిక్షణ లో అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 12 రోజులపాటు వివిధ అంశాల్లో శిక్షణ పొందిన ఆపదమిత్ర వాలంటీర్లు శిక్షణ కార్యక్రమంలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, వాలంటీర్లు ఏ విధంగా సేవలు అందించాలనే విషయాలను తెలుసుకున్నట్లు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆపదమిత్ర వాలంటీర్లకు సర్టిఫికెట్లు, ఐడి కార్డులను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, పరకాల మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం జిల్లా మేనేజర్ జయశ్రీ, సైకాలజిస్ట్ శ్రీనివాస్, శిక్షణ పొందిన ఆపదమిత్ర వాలంటీర్లు పాల్గొన్నారు.











# మాలల కమ్యూనిటీ హాల్ కు ఎమ్మెల్యే సహకరించాలి

*హసన్ పర్తి, జూన్ 12, ప్రభాతవార్త*

.గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి లో మాల కులస్తుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు సహకరించాలని మాల కులస్తులు కోరుతున్నారు. హసన్ పర్తి లోని విజయ గార్డెన్ సమీపంలో గల ప్రభుత్వ స్థలంలో మాల కులస్తులు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేసుకోగా కొంతమంది కావాలనే స్థానిక ఎమ్మెల్యేకు అబద్ధపు సమాచారాన్ని ఇవ్వడం జరుగుతుందని దాన్ని ఎమ్మెల్యే గుడ్డిగా నమ్మకుండా మాకు సహకరించాలని మాలకులస్తుల జిల్లా నాయకుడు పోతరాజు( సుక్క) ప్రభాకర్, పోతరాజు జ్ఞానేశ్వర్లు కోరుతున్నారు. అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్స్ ఉన్నప్పటికీ మాల కులస్తులకు లేకపోవడం బాధాకరంగా ఉందని దాన్ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే సహకరించి మాల కమ్యూనిటీ హాలుకు అట్టి స్థలాన్ని కేటాయించాలని వారు వేడుకుంటున్నారు. డివిజన్ లో కొంతమంది అదే స్థలంలో ఇతర నిర్మాణాలు చేపట్టడం కోసం ఎమ్మెల్యే పై ఒత్తిడి తేవడం సరికాదని, మట్టి నిర్మాణాలకు ఇతర ఇతర చోట స్థలాలను వాడుకోవాలని, దీని ద్వారా సమాజంలో అన్ని కులస్తుల ప్రజలు ఐక్యంగా జీవనం సాగించుటకు దోహద పడినవారు అవుతారని వారు వేడుకుంటున్నారు.

# అరుణాచల గిరి ప్రదక్షణ చేయాలనుకునే భక్తులకు ఆర్టీసీ శుభవార్త

## ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*జూన్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షి ణ చేయాలనుకునే టీ జి ఎస్ ఆర్ టి సి భక్తులకు శుభవార్త తెలియజేసింది. అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షి ణ కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీజిఎస్ ఆర్టీసీ వరంగల్1 డిపో నుండి ఏర్పాటు చేయడము జరిగింది అని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. సర్వీసు నంబర్ 92222 గల సూపర్ లగ్జరీ బస్సు జూన్ 27 న మధ్యాహ్నము 03.00 గంటలకు హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి జూన్ 28 వ తేదీ ఉదయము 06:00 గంటలకు ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనము మరియు మధ్యానము 01:00 గంటలకు వెల్లూరులోని శ్రీ మహాలక్షి ్మ అమ్మవారి దర్శనం, అనంతరం సాయంత్రం 07.00 గంటలకు అరుణాచలం చేరుకుంటుంది.అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షి ణ పూర్తయిన తర్వాత జూన్ 29/06/2025తేదీ మధ్యానము అరుణాచలం నుంచి బయలుదేరి 30/06/2025తేదీ ఉదయము శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నదికి వెళ్తుంది. అక్కడ దర్శనానంతరం బీచుపల్లి హనుమాన్ ఆలయం దర్శనం అనంతరం హన్మకొండ కు చేరుకుంటుంది.. అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలాగా టీ.జి.ఎస్.ఆర్టీసీ అందిస్తోంది. ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.5000 గా పిల్లలకు రూ.3500 గా సంస్థ నిర్ణయించింది. అన్ని సెస్ చార్జీలు టోలు టాక్సులు మరియు బోర్డర్ టాక్స్ కలుపుకొని టూర్ ప్యాకేజీ గా అందిస్తుంది.అరుణాచల గిరి ప్రదక్షి ణ కు భక్తుల రద్దీ దృష్ట్యా హన్మకొండ బస్ స్టేషన్ నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీ.జి.ఎస్.ఆర్టీసీ వరంగల్1 డిపో ఏర్పాటు చేసింది. ఈ సదుపాయాన్ని అరుణాచల గిరి ప్రదక్షి ణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకోవాలి అని డి. విజయభాను తెలియజేశారు. . ఈ టూర్ ప్యాకేజీని సంస్థ ..అధికారిక వెబ్ సైట్ tsrtconline.in లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చు. వరంగల్, హనుమకొండ, కాజీపేట మరియు చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ దగ్గరలోని హనుమకొండ బస్టాండ్ తో



పాటు సమీప టీ.జి.ఎస్.ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోనూ బుక్ చేసుకోవచ్చు. ఈ టూర్ ప్యాకేజీకి సంబందించిన పూర్తి సమాచారం కోసం 9063407493, 7780565971, 9866373825, 9959226047 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు అని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఉద్యానవన పంటలకు రాయితీ...




**ఒత్సాహిక రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**
**డి.సంజీవరావు, జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాకర్ వార్త,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన వన పంటల సాగుకు పెద్దపీట వేస్తోంది. లాభదాయకంగా ఉండే పండ్ల తోటలు, కూరగాయల సాగుకి ఒత్సాహిక రైతులను ప్రోత్సహిస్తుంది. క్షేత్రస్థాయిలో వారికి సలహాలు సూచనలు అందజేస్తూ ఉద్యానవన పంటల సాగులో రైతుకు ఆ శాఖ అండగా నిలుస్తోంది. ఈ క్రమంలో ములుగు జిల్లాలోని జాకారం, అబ్బాపూర్ గ్రామంలో సాగు అవుతున్న రెండవ సంవత్సరముల వయసున్న అరటి తోట, టిష్యూ కల్చర్, హైబ్రిడ్ బొప్పాయి, సాగులో ఉన్న పలు రకాల కూరగాయల పంటల సాగు విధానాన్ని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి సంజీవరావు పరిశీలించారు. జిల్లాలో 647 ఎకరాల్లో పండ్ల తోటలు, 207 ఎకరాల్లో కూరగాయలు రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. జిల్లా కేంద్రానికి దగ్గర్లో ఉన్న గ్రామాల్లో రైతులు కూరగాయలు, పండ్ల తోటలు, పూల తోటలు సాగు చేస్తే మంచి ధరతో పాటు, మార్కెట్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రస్తుతము అరటి, బొప్పాయి, కూరగాయల తోటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. అరటిలో అకాల వర్షాలకు గెలల బరువుతో చెట్లు పడిపోకుండా ఎండు కర్రలను ఊతం (సపోర్టుగా) పెట్టాలిని సూచించారు. అరటిలో మొక్కలు నాటిన మూడో వారం నుండి ఆరో వారం వరకు ప్రతి మూడు రోజులకు ఒకసారి, ఏడో వారం నుండి 14వ వారం వరకు, 15 వ వారం నుండి 24వ వారం వరకు 31 వ వారం నుండి 35 వారం వరకు, (గెలులు వేసిన తర్వాత) ప్రతి మూడు రోజులకు ఒకసారి యూరియా, పొటాష్ ఎరువులను సిఫార్సు చేసిన మోతాదులో డ్రిప్ ద్వారా మొక్కలకు అందించాలనీ, అరటిలో డ్రిప్ ద్వారా నీరు ఇచ్చినప్పుడు పంటకాల పరిమితి 20 నుండి 30 రోజులు తగ్గుతుందన్నారు. దిగుబడి 20!! పెరుగుతుందని, కలుపు ఎదుగుదల అదుపులో ఉంచి 40 శాతం వరకు నీటిని 25 నుండి 50!! వరకు ఎరువులు ఆదా చేయవచ్చన్నారు. ఈ విధంగా చేయడం వలన చీడపీడల సమస్య తగ్గుతుందన్నారు. బొప్పాయిలో పండ్లను సకాలంలో మార్కెట్ కు తరలించాలనీ తెలిపారు. సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి పథకము క్రింద 40!! రాయితీ అరటికీ హెక్టారుకు రూ. 42,000/మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ, హెక్టారుకు రూ. 48000/ బొప్పాయికి హెక్టారుకు రూ. 18,000/ డ్రాగన్ ఫ్రూట్ హెక్టారుకు రూ. 1,62,000/ రాయితీ ఉద్యాన శాఖ అందిస్తుందని అన్నారు. పూర్తి వివరాలుకు సమీప ఉద్యాన అధికారులను లేదా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ కార్యాలయంను సంప్ర దించి ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి డి.సంజీవరావు తెలిపారు.

# అన్ని దానాల కన్నా... అన్నదానం మిన్న..

**బండారి కుమార్, సిఐ వెంకటాపురం.**




**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త:** అన్నదానం ఎంతో గొప్పదని వెంకటాపురం సిఐ బండారి కుమార్ అన్నారు గురువారం మండల కేంద్రంలో ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం లోని సాయిబాబా మందిరం వద్ద ప్రతి గురువారం దాతలు భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపట్టి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా సీఐ కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు హాజరయ్యారు. ప్రతి గురువారం అన్నప్రసాద కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని సాయి బాబా భక్త మండలి మండలంలోని పేద అనాథ పిల్లల శ్రేయస్సు కోసం కృషి చేయాలని సూచించారు అనంతరం ఈ కార్యక్రమనికి సహకరించిన ప్రతి ఒక్కరిని శాలువాలతో ఘణంగా సన్మానించారు. అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని తానే స్వయంగా ప్రతి ఒక్కరికి వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాజేంద్ర ప్రసాద్, ఎస్సై తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుసేన్, సిపిఐ సీనియర్ నాయకులు తోట మల్లికార్జునరావు ,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ రావు, ఆలయ కమిటీ అధ్యక్షులు ధనపనేని వెంకటేశ్వర్లు, వేల్పూరి లక్ష్మి నారాయణ, జగర శివాజీ యాదవ్, శాంత మూర్తి యాదవ్, మద్దుకూరి నెహ్రు, వేల్పూరి శ్రీనివాస్, మంచన నర్సింహా రావు, సద్దనపు నర్సింహా చారి, జక్కుల శామ్ ,బచ్చు పూర్ణ చందర్ రావు ,బొమ్మ నేతాజీ ,తండ్యాల రాంబాబు,ధనపనేని నాగరాజు,ఉప్పల కృష్ణమూర్తి, మాదుగురి సుధాకర్, ఆనంతుల విజయ్ కుమార్ , జీ శ్రీనివాస్ ,ముత్తినేని భాస్కర్, చిట్టెం టాకయ్య, అన్న దాతలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూమాత రైతు సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా శ్యామ్

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



భూమాత రైతు సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన కాడపాక శ్యామ్ గురువారం ఎన్నికయ్యారు. భూమాత రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సమ్మయ్య యాదవ్ ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు బండారి ప్రశాంత్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ.. ధరణితో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రైతాంగానికి అండగా ఉంటూ భూమాత రైతు సంక్షేమ సంఘం తరఫున వారధిగా పనిచేస్తానని, తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను రైతుల సమస్యలు కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు సమ్మయ్య యాదవ్, జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీనగర్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

## విద్యార్థులకు, పుస్తకాలు యూనిఫామ్ పంపిణీ



**ములుగు, జూన్ 12, ప్రభాతవార్త :** నూతన విద్యా సంవత్సరం ప్రారంభం రోజున , ఎం పి పి ఎస్ శ్రీనగర్ పాఠశాలను మండల విద్యా శాఖ అధికారి వజ్జ తిరుపతి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,ఏక రూప దుస్తులు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# భూభారతి చట్టంతో ఆదివాసుల సాగు భూమికి పట్టాలు ఇవ్వాలి..

**జి ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త:** ప్రభుత్వ భూములను కాపాడటంలో రెవిన్యూ యంత్రాంగం విఫలంమవుతుందని గోండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు పూనేం ప్రతాప్ ఆరోపించారు. ఆదివాసుల సాగు భూమికి హక్కు పత్రాలు కల్పించే వరకు గోండ్వానా సంక్షేమపరిషత్ ఉద్యమిస్తుందని అన్నారు. గురువారం కొమరం భీం కాలని ఆదివాసుల సమావేశంలో మాట్లాడారు. వాడగూడెం (జి)లో వంద ఎకరాల ప్రభుత్వ భూములను ఫారెస్ట్ శాఖకు ధారదత్తం చేశారని ఆరోపించారు. అదే భూమిలో కొమరంభీమ్ కాలని ఆదివాసులు పొడు కొట్టు వ్యవసాయానికి అనుకూలంగా భూమి మార్చుకొని సాగు చేస్తుంటే రెవిన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డు ఎందుకు పెట్టారని సూటిగా ప్రశ్నించారు. గతంలో అదే భూమిలో గిరిజనేతరులు ఆదివాసులని అడ్డుకొని చుట్టూ బౌండరీలు ఏర్పాడు చేస్తుంటే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఏం చేస్తుందని సూటిగా ప్రశ్నించారు. ఇది కేవలం రాజకీయ ప్రలోబాలతో ఆదివాసులకు భూమిని దక్కకుండా అధికారులు కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కుట్రను గొండ్వాన సంక్షేమ పరిషత్ తిప్పి కొడుతుందని హెచ్చరించారు. కొమరం భీం కాలని ఆదివాసులకి భూమి దక్కేవరకు ఈ ఉద్యమం ఆపబోమని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కొమరం భీం కాలని ఆదివాసులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించాలి మహేందర్, స్వామి దాస్

*ములుగు, జూన్ 12, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రం లోని నూతనంగా నిర్మించ బడుతున్న కలెక్టర్ ఆఫీసు భవన నిర్మాణ కార్మికులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ, బాలల తో పని చేయించడం నేరం అని, బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పిల్లలతో పనులు చేయిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని, పలక బలపం పట్టవలసిన చేతులు పలుగు పారా పట్ట వద్దని, బాల కార్మికులను గుర్తించి వారికి అన్ని వసతులను కల్పించి సంపూర్ణ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, ఇది ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని అన్నారు, మరియు ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, మరియు భవన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర రైతు వ్యతిరేక విధానాలపై సంఘటితంగా ఉద్యమించాలి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు**

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



గోవిందరావుపేట మండలం కేంద్రంలో గురువారం నాడు తెలంగాణ రైతు సంఘం రెండవ జిల్లా మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా గోవిందరావుపేటలో రైతులు పెద్ద ఎత్తున ర్యాలీ చేసుకుంటూ, పీఎస్ఆర్ గార్డెన్ లో మహాసభ నిర్వహించడం జరిగింది. మహాసభ కంటే ముందు జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకుడు గుండు సత్యనారాయణ చేశారు.ఈ మాహా సభకు చిట్టెం ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిలుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు సూడి కృష్ణారెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందని, పార్లమెంట్లో గిట్టుబాటు ధర చట్టం కోసం రైతులు పెద్ద ఎత్తున రెండు సంవత్సరాల నుండి, ఆందోళన చేస్తున్న పార్లమెంట్లో చట్టం తేలేదని, ఎన్నికల ముందు గిట్టుబాటు ధర చట్టం పార్లమెంటు తెస్తానని హామీ ఇచ్చి, రైతుల ను మోసం చేశారని ఈరోజు కార్పొరేట్లకు అనుకూలంగా చట్టం తెచ్చి వేలాది ఎకరాల భూమి అప్పజెప్పుతున్నారని పేర్కొన్నారు. రైతుల పోరాట ఫలితంగా మూడు నెలచట్టాలు రద్దుచేసి, నూతనంగా జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదా పేరుతో కార్పొరేట్లకు అనుకూలంగా ఈ చట్టం తెచ్చారని పేర్కొన్నారు .దీనికి వ్యతిరేకంగా రైతులు సంఘటితంగా ఆందోళన నిర్వహించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు రుణమాఫీ రెండు లక్షల వరకు ఇస్తానని అమలు చేయలేదని ,అనేక మంది రైతులు రెండు లక్షల పైన ఉన్న బాకీలు గట్టి ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. రైతు భరోసా ను రైతులు కాస్తు చేస్తున్న భూములు అన్నిటికీ ఇస్తానని, గతంలో మూడెకరాల భూమికే రైతు భరోసా వర్తింపజేశారని, ఈ ఖరీఫ్ సీజన్లో ఎకరం నుండి మొదలు పెట్టి ఎన్ని ఎకరాలకు ఇస్తారో తెలియదని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వ్యతిరేకంగా పని చేస్తున్నాయని, ప్రభుత్వ ఇచ్చిన హామీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ములుగు జిల్లాలో వడగండ్ల వాన పడి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని, వారికి వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని అంతే కాకుండా జిల్లాలో నకిలీ విత్తనాలతో, మొక్కజొన్న రైతులు నష్టపోయారని వారికి ఎకరాకు లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు .రైతాంగ గిట్టుబాటు ధర కోసం, పోడు భూముల హక్కుల కొరకు హక్కుపత్రాలు వచ్చేవరకు పోరాటాలు నిర్వహించామని, జిల్లాలో సాగునీటి సౌకర్యం లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, గోదావరి జిల్లాలో ములుగు జిల్లాకు అందించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ భూములలో కాస్త కబ్జాలో ఉన్న పేదలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పోడు భూములకు ఇంకా 40 వేల ఎకరాల భూమి కి అక్కుపత్రాలు ఇవ్వలేదని వారికి కూడా సర్వే చేసి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి ,ఎండి గఫూర్ పాషా, తీగల ఆదిరెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు, సోమ మల్లారెడ్డి, గుండు లెనిన్ ,ఒకే నాగేశ్వరరావు ,వ డకాపురం సారయ్య ,బండారి నరసింహులు, నలబోయిన పాపారావు, కావిరి నాగయ్య, సురేష్ గజ్జల సుధాకర్, గౌరారపు చంద్రశేఖర్, కాంటెం సత్యం,తోట నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకలు జరుపుకోవడానికి అది కాంగ్రెస్ పార్టీ కార్యాలయమా...?

**బిజెపి రాష్ట్ర దళిత మోర్చా అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత.**



**ఏటూరునాగారం రూరల్ జూన్ 12, ప్రభాత వార్త :** గురువారం కన్నాయిగూడెం మండల కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత మాట్లాడుతూ, పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అనుచరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నాయి గూడెం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ను కాంగ్రెస్ పార్టీ జన్మదిన కార్యక్రమాలకు ఉపయోగించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చినారా అని అన్నారు. అదేవిధంగా ములుగు నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ కార్యాలయాలను కూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయలుగా ఉపయోగించుకోవడం, దానికి ప్రభుత్వ అధికారులు కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులుగా వ్యవరించడం ఏమిటని అన్నారు. దీని కన్నా ప్రభుత్వ ఉద్యోగాలకు రాజీనామా చేసి ఫుల్ టైం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా ఉంటే బాగుంటదని సూచించారు. ఇప్పటికైనా ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల మేధావులు ఆలోచించండి కాంగ్రెస్ నాయకులకు రోడ్లు బిల్డింగ్స్ అభివృద్ధి పనులు కావాలి, జన్మదిన కార్యక్రమాలు కావాలి, సంక్షేమ పథకాలు నాయకులకు కావాలి కానీ కన్నాయిగూడెం మండలంలోని ప్రజలకు బ్యాంకు లేక ప్రజలు ఈ ప్రాంత రైతులు ఇబ్బంది పడుతూ ఉన్నారని ఏ రోజైయినా కాంగ్రెస్ తెరాస నాయకులు మాట్లాడిన చరిత్ర ఉన్నదా అని ఆలోచన చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంత వనరులైన దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి నీళ్లు ములుగు ప్రాంతానికి పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఇక్కడ ఉన్న వనరులను దోసుకెళ్తూ ఉంటే ఈ ప్రాంత నాయకులు పాలాభిషేకలు భర్త్ డే కేకులు కట్ చేసి ఉత్సవాలు జరుకొంటున్నారు. కానీ ఈ ప్రాంత ప్రజల సమస్యలపైన కాంగ్రెస్ తెరాస నాయకులు మాట్లాడిన చరిత్ర ఉన్నదా అని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత డిమాండ్ చేశారు.

# విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలి.**

**ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో మెదగాలి.**

**మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



**ఏటూరునాగారం రూరల్,జూన్ 12, ప్రభాత వార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల భవనంలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పాఠశాల యూనిఫామ్ లను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఈ నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలలు పున ప్రారంభ కాగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాములను అందించడం గొప్ప విషయమని, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాణ్యమైన విద్యను అందించడానికి ప్రత్యేక చొరవ తీసుకొని విద్యపై దృష్టిపై సారించారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు యూని ఫాములను కుట్టించడానికి మహిళలకు అవకాశం కల్పించడం జరిగిందని వివరించారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు ఇప్పటికే 10 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, రానున్న రోజుల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు మరో 150 కంప్యూటర్లు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడానికి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేయాలని, ఉపాధ్యాయులు సైతం పాఠశాలల్లో విద్యార్థి తరహాలో కొన సాగుతూ నాణ్యమైన విద్యను అందించేందు కృషి చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో మెదిగిలినప్పుడే విద్యార్థినీ, విద్యార్థులు మంచి పౌరులుగా ఎదుగుతారని సూచించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించడంతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని, పిల్లలు ఆరోగ్యకరంగా ఉండేదుకు వారికి సూచన చేయాలని సూచించారు.ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, ఏ ఎస్పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏటూర్‌నాగారం వార్త

# బస్ డిపో నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

**7 కోట్లతో లో బస్సు డిపో నిర్మాణం**

**మేడారం జాతర వరకుఅందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేయాలి**

**నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణం చేపట్టాలి**

**ఏజెన్సీ గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగు పడుతుంది**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు నందు బస్ డిపో నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఏటూర్ నాగారంలో బస్ డిపో నిర్మాణంతో ఏజెన్సీ గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని అన్నారు. రాష్ట్ర రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఏడుకోట్ల రూపాయలతో బస్ డిపో నిర్మాణం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఫిబ్రవరిలో వచ్చే మేడారం జాతర వరకు బస్ డిపో నిర్మాణం పనులు పూర్తి చేసే విధంగా కృషి చేయాలని ఆర్టీసీ అధికారులను,కాంట్రాక్టర్లను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి , సంపత్ రావు, ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా ఐఏఎస్, ఏఎస్పి శివం ఉపాధ్యాయ,ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సల్మాన్ రాజ్, రీజినల్ మేనేజర్ వరంగల్ విజయ భాను , డిప్యూటీ ఆర్ ఎం ఓ భాను కిరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, డిపో మేనేజర్ అర్పిత,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల కృషితోనే ఉత్తమ ఫలితాలు

**రాష్ట్ర సంయుక్త సంచాలకులు సోమిరెడ్డి**



**గోవిందరావుపేట ప్రభాతవార్తన** ఉపాధ్యాయుల సమిష్టి కృషితోనే,గత విద్యా సంవత్సరంలో ములుగు జిల్లా రాష్ట్రస్థాయిలో ఎనిమిదవ స్థానాన్ని సొంతం చేసుకొని తన సత్తా చాటిందని,రాష్ట్ర సంయుక్త సంచాలకులు సోమిరెడ్డి ప్రశంసించారు.గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసర ప్రాంగణంలో నిర్వహించిన ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని తల్లిదండ్రుల సహకారంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఇష్టా గోష్టిగా మాట్లాడి విద్యాసంబంధమైన విషయాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని పాఠశాలను సందర్శించి పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాల పంపిణీని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం లాగే ప్రస్తుత 202526 విద్యా సంవత్సరాన్ని కూడా మొదటి నుంచే విద్యార్థుల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని నాణ్యమైన విద్య అందించడంలో రాజీలేని విధంగా కృషిచేసి ములుగు జిల్లా ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో మరో మారు చాటాలని ఉద్బోధించారు. నూరు శాతం ఫలితాలు సాధించడంతోపాటు పదిమంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించిన సందర్భంగా ఉపాధ్యా యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు వన్నాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదల అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సాధ్యం

## -ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శివరాణి

## -కాటారం అంగన్‌వాడీలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట

కాటారం, జూన్ 12, ప్రభాతవార్త



అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రాంలో భాగంగా కాటారం అంగన్వాడి సెంటర్లో సిడిపిఓ రాధిక రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినదని సూపర్‌వైజర్ శివరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ శివరాణి మాట్లాడుతూ..మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట ప్రత్యేక ప్రోగ్రాంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంగన్వాడీలో పిల్లలు స్వేచ్ఛగా నేర్చుకునేందుకు రంగురంగుల బొమ్మలు, పుస్తకాలు, ఆట వస్తువులు ఉంటాయన్నారు. పిల్లల అభివృద్ధికి దోహదపడేందుకు ప్రియదర్శిని సిలబస్ ద్వారా టీచరు పిల్లలకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంగ్లీషు మరియు తెలుగు రైమ్స్ కథలు వివిధ అంశాలపై సంభాషణ ఆటలు, డ్రాయింగ్ కలరింగ్ ఆక్టివిటీస్ ద్వారా పిల్లలకు విద్యను చెప్పడం జరుగుతుందన్నారు. అంగన్వాడి సెంటర్లో పిల్లలు ఆడుకునేందుకు భాషాభివృద్ధికి మరియు సాంఘిక భావోద్వేగ అభివృద్ధికి అవకాశం కల్పిస్తున్నారు. అలాగే పూర్వ పటనం, లిఖిత, వ్రాత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు కూడా కృషి చేస్తున్నారన్నారు. అంగన్వాడి సెంటర్ పరిధిలోని లబ్ధిదారులు అందరు కూడా అంగన్వాడిలో అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. రెండున్నర సంవత్సరాల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్‌కి పంపించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ప్రతం ఎన్జీవో కో-ఆర్డినేటర్ సమ్మయ్య హాజరై మాట్లాడారు. పిల్లలకు అంగన్వాడి సెంటర్లో కార్నర్స్ ద్వారా కూడా విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్నర్స్ ద్వారా పిల్లలకు శారీరక అభివృద్ధి సామాజిక భావోద్వేగా మరియు నైతిక అభివృద్ధి మేధో అభివృద్ధి భాష మరియు అక్షరాస్యత అభివృద్ధి సౌందర్య మరియు సాంస్కృతిక అభివృద్ధి ఉంటాయని వీటి ద్వారా పిల్లలకు మంచి అలవాట్లు సంభాషణ కథలు, పాటలు, ఆటలు సృజనాత్మకత పూర్వ అక్షరాస్యత నైపుణ్యాలు పూర్వ గణిత భావనలో శాస్త్రీయ పరిజ్ఞానం ఆటపాటలతోటి కూడిన విద్యను అందించడం జరుగుతుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ విమల, శ్యామల, ప్రేమలత, కృష్ణవేణి మరియు కిశోర బాలికలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన ట్రైనింగ్ ఐఏఎస్‌లు

కాళేశ్వరం, జూన్ 12, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో 2024 ఐఏఎస్ ల బృందం పర్యటించారు. వారు శ్రీ కాళేశ్వరముక్తీశ్వర దేవస్థానంలో స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా అర్చకులు వారికి మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, శుభానంద అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కుంకుమార్చన పూజలు చేశారు. వారికి అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదం అందజేశారు.

**కాళేశ్వరం ప్రాజెక్టులు సందర్శన..:** ఐఏఎస్ ల బృందం అంతర్ రాష్ట్ర వంతెనను, కన్నెపల్లి లక్ష్మీ ్మ పంప్ హౌస్, మేడిగడ్డ లక్ష్మి ్మ బ్యారేజ్ ను సందర్శించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ లు సౌరబ్ శర్మ, సలోని చోబ్రా, హర్ష చౌదరి, కేరోలిన్ చింగ్తయానమావి, కొయ్యాడ ప్రణయ్ కుమార్ లు పాల్గొన్నారు వీరి వెంట మహాదేవపూర్ డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, లైసెన్ అధికారి అబ్బాస్, ఇరిగేషన్ డిఇఇ సత్య బాబు, సురేష్, ఎఇఇ, ఎఇ, తదితరులు పాల్గొన్నారు.

# మెలకువలను పాటించి వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

నెక్కొండ, జూన్ 12, ప్రభాతవార్త



రైతులు మెలకువలను పాటించి వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం మండలంలోని తోపనపల్లి, పెద్దకోర్పోలు గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. ఎడ్ల హరి, డా.ఎం.మధు, డా.జోగు కమలాకర్, ఎల్.సుహాసిని, మండల వ్యవసాయ అధికారి ఏ నాగరాజు, ఏఈవోలు ఎన్ అరుణ్‌కుమార్, ఏ.రాజేష్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులకు, వివిధ పంటలలో అధిక యూరియా వాడకం వల్ల కలిగే నష్టాలను అలాగే, వివిధ పంటలలో సాగునీరు, పంట దశలను బట్టి వాడు విధానం, తెలియజేశారు. ముఖ్యంగా వరి సాగు చేయు రైతులు వరికి ముందుగా పచ్చిరొట్ట, ఎరువులు, జీలుగా, పెసర వంటి పంటలను సాగుచేసి నెలలో సేంద్రీయ కర్బనం మోతాదు పెంచాలి, వరి రైతులు ముఖ్యంగా వానకాలం నాట్లు ఆగస్టు 15 లోపు, యాసంగి వరినాట్లు జనవరి 26 లోపు వేసినట్లయితే పంటను వడగళ్ల వానలు, అకాల వర్షాల నుండి కాపాడవచ్చునని తెలియజేశారు. యాసంగి పంటలుగా ఆముదం, కుసుమలు, నూనెగింజల పంటల సాగునుపెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు గైలక్ష్మణ్, కే.లక్ష్మారెడ్డి, బొడ్డుపల్లి యాదగిరి, జీ.సతీష్ పాల్గొన్నారు.

# పలు పాఠశాలల తనిఖీ

చెన్నారావుపేట, జూన్ 12, ప్రభాతవార్త



జిల్లా స్థాయి అధికారులు మండలంలోని పలు పాఠశాలలను సందర్శించారు. ఈ మేరకు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉంద్రాతి సృజన్‌తేజా ఎంఆర్‌సితో పాటు ఎస్సీ కాలని, నాయకబోడుకాలని, చెన్నారావుపేట, పాపయ్యపేట, జల్లి తదితర పాఠశాలలను సందర్శించి రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైనందున ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచి మెరుగైన విద్యను అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో సరళ, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యదర్శి లేక కుంటుపడుతున్న గ్రామాభివృద్ధి

చెన్నారావుపేట, జూన్ 12, ప్రభాతవార్త



మండలంలో ప్రత్యేక గుర్తింపు పొందిన జల్లి గ్రామానికి పంచాయతీ కార్యదర్శి లేక పాలన కుంటుపడుతుందని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ అన్నారు. ఈ మేరకు గురువారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి మూడు నెలలుగా పూర్తి స్థాయి కార్యదర్శి లేదన్నారు. ఇంచార్జి కార్యదర్శులతో ఇబ్బందులు ఉన్నాయన్నారు. దీంతో గ్రామంలో కనీస వసతులు, పాలన పరంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇదే గ్రామం నుండి గతంలో నలుగురు రాజకీయ నేతలు ఎంపిపిగా చేసిన ఘనత ఉందన్నారు. అలాంటి గ్రామాన్ని నాయకులు పట్టించుకోక పోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం, సంబంధిత అధికారులు పట్టించుకొని గ్రామానికి పంచాయతీ కార్యదర్శిని నియమించాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలి

చెన్నారావుపేట, జూన్ 12, ప్రభాతవార్త




ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంఇవో బైరి సరళ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. విద్య, వైద్యం, వసతులు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే గ్రామైఖ్య సంఘాల బాధ్యులు, విద్యార్థులకు ఏకరూప దుస్తులు సకాలంలో అందిస్తారన్నారు. మహిళా సంఘాలు సైతం బడిబాటలో పాల్గొంటూ విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ముక్కెర ఈశ్వర్‌తో పాటు సీసీలు గ్రామైఖ్య సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలి

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి

మహబూబాబాద్ టౌన్,జూన్12,ప్రభాతవార్త:




బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ, సిడబ్ల్యూసి ఆధ్వర్యంలో స్థానిక తొర్రూరు బస్టాండ్ నుండి తహశీల్దారు కార్యాలయం మీదుగా కోర్టు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ చైతన్య సదస్సుల ద్వారా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి మనవంతు కృషిచేయాలన్నారు. చాలామంది తల్లిదండ్రులకు వారి ఆర్థికలేమి కారణంతో తమ పిల్లల్ని పనులకు పంపిస్తున్నారని అలా పిల్లల్ని పంపించడం వలన వారి బాల్యం మొత్తం చదువులేక క్రమశిక్షణ లోపించి చెడు అలవాట్లకు లోనై వారు సంఘ విద్రోహ శక్తులుగా మారే అవకాశం ఉంటుందన్నారు. 14సంవత్సరాల లోపు పిల్లల్ని తప్పనిసరిగా పాఠశాలలకు పంపించాలని, అలా కాకుండా వారిని పనులకు పంపించిన వారు, పనిలో పెట్టుకున్న వారు ఇద్దరు శిక్షార్హులే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి, అదనపు జూనియర్‌లు కృష్ణతేజ్, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ నాగవాణి, జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ప్రేమ్‌చంద్, సభ్యులు, ప్రభుత్వ న్యాయవాది నగేష్‌కుమార్, సీనియర్ న్యాయవాదులు, కోర్టు కార్యనిర్వహణ అధికారి క్రాంతికుమార్, పోలీస్ సిబ్బంది, సఖి,భరోసా,సత్యార్థి కైలాష్ ఫౌండేషన్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట తహసీల్దార్‌గా అబిద్‌అలీ

చెన్నారావుపేట, జూన్ 12, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల నూతన తహసీల్దార్‌గా జిల్వార్ మహ్మద్ అబీద్‌అలీ నియమితులయ్యారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన ఫణికుమార్ బదిలిపై వరంగల్ ఆర్డీఈవో కార్యాలయానికి వెళ్లారు. ఇతని ప్లేస్‌లో అక్కడే పనిచేసే అబిద్‌అలీ చెన్నారావుపేటకు వచ్చారు. దీంతో గురువారం విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు. కాగా నూతన తహసీల్దార్‌గా విధుల్లో చేరడంతో కార్యాలయం సిబ్బంది తదితరులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేయాలి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వందరోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగం గా గురువారం



నగర పరిధి 43 వ డివిజన్ పరిధి లోని సత్యసాయికాలనీ, రంగశాయిపేట ప్రాంతాల్లో నిర్వహించిన ర్యాలీ, అవగాహన కార్యక్రమం లో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వరంగల్ నగరంలో 100 రోజుల ప్రణాళిక విజయవంతం చేయాలని ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనేల అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ అరుణ విక్టర్, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ శానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్రమ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తను వేరుగా అందించాలి

### బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

### 43 వ డివిజన్ పరిధి సత్యనారాయణ కాలనీ

### రంగశాయి పేట లో స్వచ్ఛ ర్యాలీ....

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

తడి పొడి చెత్తను వేరుగా అందించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం నగర పరిధి 43 వ డివిజన్ పరిధి సత్యనారాయణ కాలనీ రంగశాయి పేట లో వంద రోజుల కార్యాచరణ లో భాగం గా నిర్వహించిన అవగాహన ర్యాలీ లో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ గృహాల యాజమాన్యాలు తమ



వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటో లకు తడి పొడి చెత్తను వేరు చేసి విడిగా అందించాలని తడి చెత్త ను ఇంటిలోనే మెన్యూర్ (ఎరువు)గా తయారు చేసుకొని ఇంటి లోని మొక్కలకు ఎరువుగా ఉపయోగించుకోవచ్చునని తద్వారా చెత్త పరిమాణాన్ని గణనీయం గా తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదం అవుతుందని పొడి చెత్త యందు ప్లాస్టిక్ సంబంధ వ్యర్థాలను వేరు చేసి పరిశ్రమలకు పంపించడం జరుగుతుందని చెత్త ను డ్రైనేజ్ లలో వేయడం మురికి నీరు అక్కడే నిలిచిపోయి దోమల వ్యాప్తి కి ఆస్కారం ఉంటుందని సమగ్ర శానిటేషన్ నిర్వహణకు ప్రజల నుండి సహకారం అవసరం అని ఈ సందర్భం గా కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ అరుణ విక్టర్ సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ శానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్రమ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీవి చిల్లర రాజకీయాలు

తరిగొప్పుల, జూన్ 12 ప్రభాతవార్త :

రోజురోజుకీ బిఆర్ఎస్ పార్టీలో నాకు వస్తున్నా ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బిఆర్ఎస్ మండల నాయకులు భూస యాదగిరి మండిపడ్డారు. తరిగొప్పుల మండలకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో




ఆయన మాట్లాడుతూ వాట్సాప్ గ్రూపులో తను కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నారని దుష్ప్రచారం చేస్తూ ప్రచారమాధ్యమాల్లో పోస్టింగులు పెడుతూ పబ్బం గడుపుతున్నారని, ఇలాంటి చిల్లర రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్యఅని, రోజురోజుకు బిఆర్ఎస్‌కు ఆదరణ చూసి ఓర్వలేక పోతున్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మండలంలో నాయకులు లేరని ఇలాంటివి సృష్టించి మాలో ఐక్యతను దెబ్బతీయాలని చూస్తున్నారని, ఇలాంటివి ఇంకొకసారి చిల్లర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్లో మండల నాయకులతో కలిసి దీనిపై పిటిషన్ అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, చిలువేరు లింగం, నేతుల సత్తయ్య, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, బత్తిని సురేందర్, నేతుల సత్తయ్య, సుంకరిరవి తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి పాటించి నేల ఆరోగ్యాన్ని కాపాడండి

పర్వతగిరి, జూన్ 12, ప్రభాతవార్త

పంట మార్పిడి పాటించి నేల ఆరోగ్యాన్ని కాపాడలని వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నారు. మండలంలోని కల్లెడ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా తక్కువ యూరియా వాడకకం, సాగు ఖర్చులను తగ్గించుకొని నేల, నీరు వాతావరణం కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు. అవసరం మేరకు రసాయనాలను వాడుకోవాలని, అంటే ఎరువులు, గడ్డిమందులు, పురుగుమందులు, తెగులు మందులు, సిఫారసు మరకు మాత్రమే వాడాలని, తద్వారా నేల నీరు, వాతావరణ కాలుష్యమును తగ్గించుకోవచ్చని సూచించారు. రైతులు ఎరువులు, విత్తనాలు పురుగుమందులు, తెగులు మందులు, కొనుగోలు చేసినప్పుడు తప్పక కొనుగోలు రసీదును తీసుకోవాలని తద్వారా పంటలకు ఏ సమయంలో అయినా నష్టం వాటిల్లినప్పుడు నష్టపరిహారాన్ని ఆ కంపెనీ నుంచి పొందడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందని సూచించారు. అదేవిధంగా సాగునీటిని ఆదా చేయడం ద్వారా నీటి విలువలను కాపాడాలని తద్వారా రాబోయే తరాలకు మంచి నీటి వనరులను మంచి చెరువులను, మంచి నీటి నదుపాయాలన్ని అవసరాలు నెరవేరే విధంగా ఉండాలని తెలిపారు. పంట మార్పిడి విధానం అవశ్యకతపై వివరించారు.



## సిద్దేశ్వరాలయంలో వేలం ఆదాయం రూ.18.04లక్షలు

బచ్చన్నపేట, జూన్ 12 ప్రభాతవార్త :

శ్రీ సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం టెంకాయలు, పూజసామాగ్రి అమ్ముకొను హక్కు వేలంపాటను రూ.15లక్షల 9వేలకు బచ్చన్నపేట మండలం కొడ్వటూరు గ్రామానికిచెందిన మిన్నెలాపురం యాకమ్మ పాట దక్కించుకోవడం జరిగింది. అలాగే వరంగల్‌జిల్లాకేంద్రానికి చెందిన మొగ్గ ప్రవీణ్ లడ్డు, పులిహోర, పలహారంకు వేలం రూ.2లక్షల 95వేలకు పాట దక్కించుకోవడం జరిగిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి చిందం వంశీ తెలిపారు. అలాగే తలనీలాలకు సంబంధించి వేలంపాట వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. కాగా, మొత్తం వేలం పాటద్వారా రూ.18.04లక్షల ఆదాయం లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి చిందం వంశి, పర్యవేక్షణ అధికారి వెంకటలక్ష్మీ, ఇన్స్పెక్టర్ ఆలయ చైర్మన్ మల్లారెడ్డి, ధర్మకర్తల మండలి, అర్చకులు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.






## భూ నిర్వాసితులకు త్వరితంగా పరిహారం చెల్లించండి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ కలెక్టరేట్ జూన్ 12 ప్రభాత వార్త:

ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణంలో భూముల అప్పజెప్పిన భూ నిర్వాసితులకు పెండింగ్ లో ఉన్న పరిహారం త్వరితగతిన చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి తో కలిసి కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులకు పరిహారం



చెల్లింపు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో రాజీవ్ మెగా టౌన్షిప్ లే అవుట్ అనుమతుల పురోగతి తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షి ంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటులో గొర్రెకుంట, ఏనుమాముల, ఖిలా వరంగల్, ఉర్సు మండలా ల్లోని గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులకు పెండింగ్లో ఉన్న భూ సేకరణ పరిహారాన్ని త్వరితంగా చెల్లించాలని అధికారులను ఆదేశిం చారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వం భూపట్టాలు అంద జేసిన 863 మందికి రాజీవ్ మెగా టౌన్షిప్ ఏర్పాటు నిమిత్తం వెంటనే లేఅవుట్ అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కే యం టి పి జోనల్ మేనేజర్ స్వామి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,కుడా పిఒ అజిత్ రెడ్డి, తాసిల్దార్లు నాగేశ్వరరావు రాజ్ కుమార్, మొహమ్మద్ ఇక్బాల్, రియాజుద్దీన్, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాలసదనంలో బాలికలకు ఉచిత వసతి

జనగామ టౌన్, జూన్ 12 ప్రభాతవార్త :

జనగామ జిల్లాలోని మహిళలు, పిల్లలు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న బాలసదనంలో ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు చదువుతున్న ఆరునుంచి పదమూడు సంవత్సరాల వయసుగల బాలికలకోసం మొత్తం 30సీట్లు ఖాళీగా ఉన్నాయని జిల్లా సంక్షేమ అధికారి డి.ఫ్లోరెన్స్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలసదనంలో తల్లిదండ్రులు లేని బాలికలు, నిరాదరకు గురైన బాలికలు, కుటుంబ ఆశ్రయంలేని అర్హులైన బాలికలకు ఉచితంగా నివాసం, భోజనం, విద్యాసదుపాయాలు, దుస్తులు, ఆరోగ్య సంరక్షణ వంటివి అందించబడుతాయని పేర్కొన్నారు. ఐదవ తరగతి పూర్తిచేసిన తరువాత అటు తరువాతి విద్యా అవసరాల కోసం సమీపంలోని కేజీబీవీ పాఠశాలల్లో ఆరవ తరగతిలో చేర్పించబడుతారని తెలిపారు. అర్హులైన బాలికలు వెంటనే బాలసదనంలో చేర్పించబడేదుకు గాను జనగామ పట్టణంలోని బాలరక్షాభవన్, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, గ్రౌండ్‌ఫ్లోర్, నెంబర్ జి6, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సంప్రదించవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9949286780 సెల్‌నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## పీజీ పరీక్షల ఫీజు నోటిఫికేషన్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 12 ప్రభాతవార్త :

జూలై నెలలో నిర్వహించు కాకతీయ యూనివర్సిటీ ఎంఏ/ఎంకాం/ఎంఎస్సీ రెండవ సెమిస్టర్ (రెగ్యులర్/ఇంప్రూవ్మెంట్/ఎక్స్) పరీక్షల ఫీజు నోటిఫికేషన్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య సంయక్తంగా గురువారం విడుదల చేశారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 20వ తేది వరకు, అపరాధ రుసుము రూపాయలు 250/తో ఈనెల 26వ తేదివరకు ఉన్నట్టు అనోటిఫికేషన్ లో వెల్లడించారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ లో చూడవచ్చు అని తెలిపారు.




## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

*జనగామ కల్చరల్, జూన్ 12 (ప్రభాతవార్త) :*
ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా జడ్పీహెచ్ఎస్ ఓబుల్‌కేశ్వపూర్ పాఠశాలలో జిల్లా విద్యాశాకాధికారి దర్శనం



భోజన్న మండల విద్యాశాకాధికారి, శంకర్‌రెడ్డి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగిళ్ల నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం 40మంది విద్యార్థులను నమోదు చేసి నాణ్యమైన విద్యను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శకమిటీ చైర్మన్ బత్తెపు ఉమ, ఉపాధ్యాయులు సంధ్య, సూర్యనారాయణ, ఆడెపు శ్రీధర్, దామోదర్ రెడ్డి, శమీమ్, విష్ణుమూర్తి, రవీందర్, శాంతికుమారి, రవి కుమార్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోగిన బడిగంట.. తెరుచుకున్న గేట్లు

*నర్మెట, జూన్ 12 (ప్రభాతవార్త) :*
గత 45రోజుల సెలవుల అనంతరం గురువారం నర్మెట మండలంలోని పాఠశాలలు తెరుచుకున్నాయి. గతంలో కన్నా పాఠశాలలను పరిశుభ్రంగా పరిసరాలను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు సిబ్బంది గురువారం పాఠశాలలకు



వచ్చిన విద్యార్థులకు తోడుగా వచ్చిన వారి తల్లిదండ్రులకు స్వాగతం పలికారు. కాగా, మాన్సింగ్‌తండా కస్తూర్బా బాలికల విద్యాలయం, ఆగపేట పాఠశాలలను డిఇఓ భోజన్న సందర్శించి విద్యార్థులకు పువ్వులు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఉచిత పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు స్కూల్ యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎం.ఐలయ్య కాంప్లెక్స్ హెచ్ఎం నీలం వేణు, హెచ్ఎంలు పైడిపల్లి దామోదర్, గంగరాజు కేశవరావు, ఎస్ఓ బైరోజు రజిత, ఉపాధ్యాయులు రావుల రామ్మోహన్‌రెడ్డి, మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రెవెన్యూ సదస్సులు

*నర్మెట, జూన్ 12 (ప్రభాతవార్త) :*
తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 6నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులు నర్మెట మండలంలో గురువారంతో ముగిసాయి. మండలంలోని 17 గ్రామపంచాయతీల పరిధిలోని ఎనిమిది రెవెన్యూ గ్రామాల పరిధిలో 1148దరఖాస్తులు అందాయని తహసిల్దారు కలకుంట్ల వెంకట రామానాజాచార్యులు తెలిపారు. నర్మెటలో గురువారం నిర్వహించిన సదస్సుకు రైతుల నుండి 346వినతులు అందాయన్నారు. కార్యక్రమంలో డిటి కురికాల వేణు, సీనియర్ అసిస్టెంట్ కళాటి యాదయ్య, ఎంఆర్ఐ సింగారం సాయిబాబా, జూనియర్ అసిస్టెంట్లు రాజ్ కుమార్, వెంకటసాయి, కవిత, రాజశ్రీ, సిబ్బంది అబ్బయ్య, ఐలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో జిల్లా ముందంజ

**- విద్యార్థుల నమోదుపైన ప్రత్యేక దృష్టి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో జనగామ మండలం ఎర్రకుంట తండా మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం కలెక్టర్ పునః ప్రారంభించారు. అనంతరం పిల్లలతో, తల్లిదండ్రులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించి విద్య ప్రాధాన్యతను, పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పాఠశాలల్లో వసతులు, పౌష్టికాహారం, మెరుగైన విద్యను అందిస్తుందన్నారు. జిల్లాలో 0శాతం నమోదు ఉన్న 75స్కూల్‌లకు సంబందించి బడిబాటలో భాగంగా ప్రత్యేక దృష్టి పెట్టి తల్లిదండ్రులను అవగాహన పరిచి చైతన్యం తీసుకవస్తు ఆయా పాఠశాలల పునః ప్రారంభానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ పాఠశాలకి 28మంది విద్యార్థులను వచ్చేలా కృషి చేసిన రేష్మ టీచర్‌ను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. విద్యార్థుల భవిష్యత్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మీదనే ఆధారపడి ఉందన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని, విద్యార్థులు బాగాచదివి మంచి స్థానంలో నిలబడాలన్నారు. ప్రభుత్వం ప్రతీ విద్యాసంవత్సరంలో ప్రతి విద్యార్థిపై లక్షరూపాయలకు పైగా ఖర్చుచేసి యూనిఫార్మ్, పౌష్టికాహారం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ అందిస్తుందన్నారు. తమ పిల్లలు ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు వచ్చేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. ప్రి ప్రైమరి విద్యకి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ పాఠశాలలో చేర్పించాలన్నారు. గత పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా కి మూడవ స్థానం లభించిందని, ఇలాగే మన జిల్లా విద్యారంగంలో ముందంజలో ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ అందించారు. కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీఓలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు కూడా వారివారి పరిధిలో గల పాఠశాలలను గురువారం సందర్శించారు. బడిబాట లో ఈ రోజు వరకు 1607 కొత్త ప్రవేశాలు ప్రభుత్వ పాఠశాలల్లో 821ప్రవేశాలు కేజీబీవీ పాఠశాలల్లో 6నుండి 12వ తరగతి వరకు కొత్త ప్రవేశాలు జరిగాయన్నారు. జిల్లాలో గత సంవత్సరం మూతపడిన 9పాఠశాలలు ఈరోజు తిరిగి ప్రారంభించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ భోజయ్య, డి.డబ్ల్యు.ఓ. ఫ్లోరెన్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, జూన్ 12 (ప్రభాతవార్త) :*
విద్యార్థులు పాఠశాల దశ నుంచి పోటీతత్వాన్ని అలవర్చుకొని ఉన్నత విద్యలు అభ్యసించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేట్ విద్యాసంస్థల్లో కార్పొరేట్ కళాశాలల్లో సీట్లను కేటాయించిన పత్రాలను 15మంది విద్యార్థిని విద్యార్థులకు అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ గురువారం కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థిని విద్యార్థుల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి కార్పొరేట్ కళాశాలలో చేరేందుకు అవకాశం కల్పించినందున విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో కళాశాలల్లో చేరికకు పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించాలని, పోటీ తత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత చదువు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలోను, మోడల్ స్కూల్స్, కేజీబీవీ, జ్యోతిరావు పూలే, తదితర పాఠశాలల్లో పదవ తరగతిలో అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్ విద్యకు చక్కని అవకాశం కల్పించి కార్పొరేట్ స్థాయిలో సీట్లను కేటాయించేందుకు చర్యలు తీసుకోవడంతో విద్యార్థుల్లో పోటీ తత్వం పెంచినట్లు అయిందని అన్నారు. తద్వారా నాణ్యమైన విద్యకై కార్పొరేట్ స్థాయిలో ఉన్నత విద్య అందిస్తున్న శ్రీ చైతన్య హైదరాబాద్, బోడుప్పల్, ట్రినిటీ, కరీంనగర్ లలోని ప్రైవేట్ కళాశాలల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు 25మంది విద్యార్థులకు అవకాశం లభించగా 15మంది విద్యార్థులకు అడ్మిషన్ లేఖలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, మైనారిటీ, బిసి సంక్షేమ శాఖ అధికారులు డాక్టర్ విక్రమ్, రవీందర్ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ రూరల్, జూన్ 12 (ప్రభాతవార్త) :*
ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. గురువారం జనగామ మండలం ఎర్ర కుంట తండా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్మాణాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు నీడ కల్పించాలని గొప్ప ఉద్దేశంతో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తం అవుతుంది. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు మాలోత్ అనిత భర్త వెంకటేశ్వర్లుతో కలెక్టర్ మాట్లాడారు. మాలోత్ అనిత ఇల్లు లెంటల్ స్థాయికి రావడంతో కలెక్టర్ అనిత భర్త వెంకటేశ్వర్లు ను అభినందిస్తూ స్లాబ్‌ను కూడా త్వరగా వేయాలన్నారు. ఇంటి నిర్మాణంపై కలెక్టర్ మాలోతు అనిత, భర్త వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. స్వయంగా దగ్గరుండి కట్టుకుంటే ఆర్థికభారం తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతి చట్టంతో రైతుల సమస్యలు పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*తరిగొప్పుల, జూన్ 12 (ప్రభాతవార్త):*
తరిగొప్పుల మండలకేంద్రంలోని రైతువేదికలో గురువారం ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు పహనీలతో రెవెన్యూ సదస్సులకు హాజరయ్యి సమస్యలు పరిష్కార దిశగా రైతులకు అవగాహన పరచడం జరుగుతుందన్నారు. అందుకనుగుణంగా దరఖాస్తులను పూర్తి చేసేందుకు హెల్ప్‌డెస్క్ ద్వారా సహకరిస్తున్నామని, అనంతరం దరఖాస్తులను స్వీకరిస్తున్నామని రైతులకు తెలియజేశారు. భూ భారతి చట్టంలో రైతుల భూముల సమస్యలు తప్పనిసరిగా పరిష్కారం అవుతాయని రైతులకు తెలియజేశారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ మహిపాల్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రామారావు, సర్వేయర్ శ్రీనివాస్, ఆర్ఐ ఆంధ్రయ్య, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

# జల దోపిడి పైన ప్రజలు రైతాంగం చైతన్యం కావాలి

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

*నర్సంపేట, జూన్ 12, (ప్రభాతవార్త)*

రాష్ట్రంలో జరుగుతున్న జల దోపిడి పైన రాష్ట్ర ప్రజలు రైతాంగం చైతన్యం కావాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో నిర్వహించిన అంతర్గత సమావేశంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి జలాలను ఆంధ్ర ప్రాంతానికి తరలించడానికి కాళేశ్వరం పైన అవినీతి కుట్రలు రేవంత్ సర్కార్ చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రబాబు ప్రభుత్వంతో కుమ్మక్కై ఆంధ్ర ప్రాజెక్టులకు రేవంత్ సహకరిస్తున్నారన్నారు. తన గురువు చంద్రబాబు కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన బురదజల్లే ప్రయత్నం ముఖ్యమంత్రి చేస్తున్నారన్నారు. రెండు సంవత్సరాల నుంచి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిగా వినియోగించకుండా రైతుల పొలాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతున్నారన్నారు. ఆంధ్రాలో నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టు కోసం గోదావరి



నీటిని లిఫ్ట్ చేయడంలేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో కలిసి తెలంగాణలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను ఎండబెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. వరంగల్ జిల్లాను సస్యశ్యామలం చేసే దేవాదుల ప్రాజెక్టు సీతారామ ప్రాజెక్టు రామప్ప పాకాల రంగాయా చెరువు లాంటి ప్రధాన ప్రాజెక్టులను ఎండబెట్టే కుట్ర జరుగుతుందన్నారు. తెలంగాణలోని గోదావరి నది పైన నిర్మించిన ప్రాజెక్టులను ఎండబెట్టి ఆంధ్ర ప్రాంతంలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటిని తరలించే కుట్రకు గురుశిష్యులు తెరలేపిస్తున్నారన్నారు. గోదావరి జలాలపైన తెలంగాణ నీటి వాటా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. నిన్న తెలంగాణ జాతిపిత కేసీఆర్‌ను ఘోష్ కమిషన్ ముందు పిలిపించి రాక్షసానందం పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు ప్రజాప్రతినిధులు ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయలేక ప్రజలకు దూరంగా తప్పించుకు తిరుగుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉన్నందునే స్థానిక సంస్థల ఎన్నికలను ఆలస్యం చేస్తున్నారన్నారు. గ్రామాలలో మరియు పట్టణాలలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.

## ఆంధ్రా కులాలను బీసీ-ఏలో విలీనం చేయకూడదు

*నర్సంపేట, జూన్ 6, (ప్రభాతవార్త)*



గతంలో కొన్ని కులాలను బీసీ-ఏ నుంచి తొలగించారని ఇప్పుడు మళ్లీ తిరిగి తొలగించిన 27 ఆంధ్రకులాలను విలీనం చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని వరంగల్ జిల్లా బీసీ ఏ హక్కుల పోరాట నాయకులు బీసీ చైర్మన్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర కులాలను మళ్లీ విలీనం చేస్తే తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉనికికే ప్రమాదం ఉన్నందున ఇట్టి ఆలోచనను బీసీ కమిషన్ విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా.బయ్య సాంబమూర్తి, ఎస్.మల్లేశం, జీజుల సాగర్, కంటే రామచంద్ర, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

*నర్సంపేట, జూన్ 6, (ప్రభాతవార్త)*



ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట అటానమస్‌లో తెలంగాణ ఉన్నత విద్య మండలి ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కల్పించే దోస్త్ డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ నేటి నుండి ప్రారంభమవుతుందని, అలాగే రెండవ విడతలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ఆన్‌లైన్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ మల్లం నవీన్ తెలిపారు. దోస్త్ నమోదు ప్రక్రియలో విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు కలిగితే కళాశాలకు వచ్చి సహాయక కేంద్రంలో పరిష్కారం పొందగలరని, కళాశాల సహాయక కేంద్రంలో విద్యార్థులకు దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేయబడుతుందని, డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తీ కొరకు మూడవ విడుతలో భాగంగా జూన్ 13వ తేదీ నుండి రిజిస్ట్రేషన్ ప్రారంభం అవుతుందని, ప్రవేశాల ప్రక్రియకు చివరి తేదీ ఈ నెల 19 నిర్ధారించడం జరిగిందని జూన్ 30వ తేదీ నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోస్త్ సమన్వయ కర్త డా.పూర్ణచందర్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ డా.బైరి సత్యనారాయణ, అకాడమీ కోఆర్డినేటర్ డా.కందాల సత్యనారాయణ, అడ్మిషన్ ఇంచార్జి డా.యం.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉత్తమ ఫలితాలు

*నర్సంపేట, జూన్ 6, (ప్రభాతవార్త)*



ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని గురిజాల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.అర్పిత అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాలలో భాగంగా జడ్పిహెచ్ఎస్, ఎంపిపిఎస్ గురిజాల పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట మండల వ్యవసాయాధికారి గురజాల గ్రామ స్పెషల్ ఆఫీసర్ టి.కృష్ణకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉభయ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాములు, నోటుపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్వేత, గ్రామ విద్యాభివృద్ధి కమిటీ బాధ్యులు జీ.సాంబయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రార్థసారధి, గ్రామ ప్రముఖులు పేరెంట్స్ నరసింహారావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఈ.చంద్రశేఖర్, ఎంఏ సాదత్, ఏ.చంద్రకళ, ఎం.నాగరాణి, సంతోష్, ఎం.రాజేష్, రాహుల్, దూలం రమేష్‌లకు పతి రమాదేవి, కనకస్వామి, సురేష్, స్రవంతి, రజిత, కల్పన, ప్రియాంక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసి ప్రత్యేక టూర్ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలి

*నర్సంపేట, జూన్ 6, (ప్రభాతవార్త)*



ఆర్టీసి ప్రత్యేక విహారయాత్ర, పుణ్యక్షేత్రాల ప్యాకేజీ సర్వీసులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విహార యాత్రలు మరియు పుణ్యక్షేత్రాల ప్రత్యేక(టూర్) ప్యాకెజ్ నర్సంపేట నుండి అన్ని యాత్రలకు బస్సులు బయలుదేరుతున్నాయి. పంచరామాలు. అమరావతి (అమరేశ్వరాలయం), భీమవరం(సోమేశ్వరాలయం), పాలకొల్లు (క్షీరరామలింగశ్వరాలయం), దాక్షారామం(భీమేశ్వరాలయం), సామలర్లకోట(కుమార రామ భీమేశ్వరాలయం) మరియు విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం 2రోజులు, ఒక్కరికి రూ.2300, సూపర్ లగ్జరీ, సాయంత్రం 6గంటలకు ఈనెల 27న నర్సంపేట నుండి బయలుదేరుతుందని తెలిపారు. వివరాలకు 9959226052, 9989038476, 9704644543, 7013000630 నంబర్లకు సంప్రదించి ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## కంచ కట్టయ్యకు ఘనంగా నివాళ్లు

*చెన్నారావుపేట, జూన్ 12, (ప్రభాతవార్త)*

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో కంచ కట్టయ్యకు గురువారం ఘనంగా నివాళ్లర్పించారు. ప్రొఫెసర్ కుల గణన జాతీయ కమిటి వైస్ చైర్మన్ కంచ ఐలయ్య సోదరుడు కట్టయ్య ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు, గొల్లకురుమ రాష్ట్ర బాధ్యులు ఆబోతు రాజుయాదవ్, ప్రొఫెసర్ కంచ ఐలయ్యతో కలిసి కట్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కట్టయ్య మరణం ఎంతో బాధాకరమని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కాగా ఇతని సంతాప సభ ఈ నెల 16న గ్రామంలో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధికార ప్రతినిధి మచ్చిక రాజుగౌడ్, రమేష్‌యాదవ్, అబ్బదాసి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

*నర్సంపేట, జూన్ 6, (ప్రభాతవార్త)*



బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి వంద శాతం అక్షరాస్యతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సామాజికవేత్త గోకా రామస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొడెం కాంతారావు అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం, జూన్ 12 సందర్భంగా స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల బాలబాలికలచే బాలకార్మికుల వ్యతిరేక ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలిని వన ప్రేమి సామాజిక వేత్త గోకా రామస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొడెం కాంతారావు రుుండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీలో విద్యార్థులు, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం, బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి. పెద్దలు పనిలో పిల్లలు బడిలో పనికెందుకు తొందర చదువుకో ముందర. బాలకార్మికులకు పని వద్దు బడే ముద్దు, బాలకార్మిక వ్యవస్థ దేశ ప్రగతికి ఆటంకం అంటూ ర్యాలీతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఛాయ సంస్థ నిర్వాహకులు కోట డేవిడ్, స్వచ్ఛంద వాలంటీర్ కాసుల వెంకటాచారి, ఉపాధ్యాయ సిబ్బంది శౌరి, అసంతీన, సుజాత, నిర్మల, స్వరూప, శ్రీలత, దివ్య, మల్లయ్య, రాజేష్, పీఈటి, స్వామి, బాలబాలికలు పాల్గొన్నారు.

## భూభారతి రెవిన్యూ సదస్సును పరిశీలించిన ఆర్డీవో

*దుగ్గొండి, జూన్ 12, (ప్రభాతవార్త)*



భూభారతి రెవిన్యూ సదస్సును నర్సంపేట ఆర్డీవో ఉమాదేవి పరిశీలించారు. మండలంలోని ముద్దునూరు గ్రామంలో గురువారం భూభారతి రెవిన్యూ సదస్సును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించే విధంగా చేయాలన్నారు. సాదాబైనామాలో పేర్లు సర్వే నెంబర్లు తప్పులు ఉన్నచో వెంటనే భూభారతిలో సరిచేసుకోవాలన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించే విధంగా చేస్తామన్నారు. డిప్యూటీ తహసీల్దార్ ఉమా, రాజేందర్, సునిత, సారంగం, రంజిత్, మురళి, నవ్య, రాజ్‌కుమార్, పవన్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నైన్ పాక ఎంపీపీ ఎస్ లో ఓ అద్భుత ఆవిష్కరణ

**పాఠశాలల ప్రారంభ తొలిరోజు డీఈవో చే డిజిటల్ క్లాసెస్ ప్రారంభం**

**ప్రభుత్వ పాఠశాలలో డీజీ క్లాసులు ఏర్పాటు పై హర్షం వ్యక్తం చేసిన డిఇఓ**

**ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య పై ప్రశంసల జల్లు**



*చిట్యాల, జూన్ 12 ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారం భం రోజు మండలంలోని నైన్ పాక ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఓ అద్భుతం ఆవిష్కృతమైంది. ప్రభుత్వ పాఠశాలలంటే గ్రామస్తులు, పేరెంట్స్ చిన్న చూపు చూసే నేటి వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడితోపాటు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు డీజీ క్లాసులను అందించేందుకు ఉపక్రమించారు. ఈ నేపథ్యంలో వారి ఆలోచనకు పదును పెట్టీ ఆచరణలో అమలు చేశారు. పాఠశాల ప్రారంభం రోజే డిఇఓ ముద్దమల్ల రాజేందర్ చే పండగ వాతావరణం లో గురువారం ప్రారంభించారు. పాఠశాలలోని ఐదు గదుల్లో ఏర్పాటుచేసిన డిజిటల్ క్లాస్ రూమ్స్ ను రు బ్బెన్ లు కట్ చేసి , రిమోట్ తో డీజీ క్లాసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో ముద్దమల్ల రాజేందర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఏ ప్రభుత్వ పాఠశాలలో లేనివిధంగా నైన్ పాక ఎంపీపీ ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం డిజీ క్లాసులను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో డిజీ క్లాసులను ప్రారంభించడం అద్భుత ఘట్టమని కొనియాడారు. బడిబాట కార్యక్రమంలో పాఠశాల పునః ప్రారంభం రోజున ఎంపీపీ ఎస్ నైన్ పాక లో ఇలాంటి బృహత్కర కార్యక్రమం తన చేతుల మీదుగా ఆవిష్కరించడం జిల్లా విద్యాశాఖ అధికారిగా తాను గర్వపడుతున్నట్లు చెప్పారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు నైన్ పాక ఎంపీపీ ఎస్ ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. గ్రామస్తులు పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న విద్యఅభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ కోడెపాక రఘుపతి, సీఎంఓ సామల రమేష్,



కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ, ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, ప్రధానోపాధ్యాయుడు పాముకుంట్ల తిరుపతయ్య, ఉపాధ్యాయులు సదానందం, శ్యామ్, అనిల్, విక్రం, హసీనా, రాజేందర్, సిపి తిరుపతి విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఏఐటీయూసీ రాజ్ కుమార్ కు పరామర్శ

*భూపాలపల్లి, జూన్ 12, ప్రభాత వార్త*



రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెక్రెటరీ జనరల్ కొరిమి రాజ్ కుమార్ ను పలువురు పరామర్శించారు. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజ్ కుమార్ ను సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఆంథోనీ నాగేశ్వరరావు, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు ఎం వి రావు, భూపాలపల్లి ఏరియా లైజన్ ఆఫీసర్ ఆర్ చంద్రశేఖర రావు, భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి, నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, దోర్నాల తిరుపతి, నారాయణమూర్తి తదితరులు పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాన్యమైన విద్య

**డీఈవో ముద్దమల్ల రాజేందర్**

*చిట్యాల, జూన్ 12 ప్రభాతవార్త;*



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసిందని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు డిఇఓ ముద్దమల్ల రాజేందర్ స్పష్టం చేశారు. ఈ మేర కు గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలో నైన్ పాక, హై స్కూల్, ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా డీఈ వో ముద్దమల్ల రాజేందర్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ని విద్యార్థులకు సుశిక్షి తులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుగుతుందని చెప్పారు. విద్యార్థుల, మానసిక, ఆరోగ్య వికాసాలను పెంపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని రమ్యను డీఈవో ప్రశంసించి, సన్మానించారు. సమావేశంలో ఎంఈఓ కోడెపాక రఘుపతి, సీఎంఓ రమేష్, సెక్టోరియల్ ఆఫీసర్ రాజగోపాల్, ప్రధానోపాధ్యాయుడు పాముకుంట్ల తిరుపతయ్య, ఉపాధ్యాయులు సుధాకర్, ప్రణీత, పల్లవి, నవీన్, రాజయ్య, రఘు, నాగరాజు, ప్రసాద్, కోటేశ్వరరావు, శ్రీనివాస్, విజయ వర్ధన్ రెడ్డి, రఘునాథ్, సిఆర్పి తిరుపతి విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెడికల్ బోర్డును పునరుద్ధరణ చేయాలి

*భూపాలపల్లి, జూన్ 12, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని బాతల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ గత మూడు నెలల కాలం నుండి సింగరేణిలో మెడికల్ బోర్డు పెట్టడం లేదని సింగరేణి కార్మికులు ఆందోళనకు గురి అవుతుందన్నారు. గతంలో మెడికల్ బోర్డులో జరిగిన కుంభకోణం దోపిడి విషయంలో పూర్తిస్థాయిలో ఇంక్వైర్ చేయడం జరుగుతుందని అందులో భాగంగానే మెడికల్ బోర్డు పెట్టడం లేదన్న ఆలోచనలు కంపెనీ ఉంది. ఈ విషయంలో సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిత్య సంఘాలు మాట్లాడకపోవడంలో అంతరాయం ఏంటి సింగరేణిలో 2017 నుండి 2025 వరకు సింగరేణిలో దాదాపుగా 17000 మంది మెడికల్ ఇన్వాల్యుడేషన్ కాదా గత ఎనిమిది సంవత్సరాలుగా మన రాష్ట్రంలో ఉద్యోగ నియమకాలలో సింగరేణిలో అతిపెద్ద కుంభకోణం జరిగింది ఈ కుంభకోణంలో గత ప్రభుత్వంలో ఉన్న రాజకీయ నాయకులు సింగరేణిలో కొన్ని కార్మిక సంఘాల నాయకులు మరియు అధికారుల పాత్ర కూడా ఈ కుంభకోణంలో ఉంది. కాబట్టి ఈ కుంభకోణంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై పూర్తిస్థాయిలో సి బి సి ఐ డి తో దర్యాప్తు చేసి దోషులకు కఠినమైన శిక్ష విధించాలనిఅదేవిధంగా సింగరేణిలో గతంలో లాగా అన్ని డివిజన్లో మెడికల్ బోర్డు పెట్టాలని గత మూడు నెలల కాలం నుండి ఎదురుచూస్తున్న కార్మికులకు వెంటనే మెడికల్ బోర్డు పెట్టాలని, అదేవిధంగా గత పది సంవత్సరాల కాలం నుండి మారు పేర్లు, విజిలెన్స్ సమస్యలతో సతమతమవుతున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తుంది. టీఎస్ యుఎస్ కార్మిక సంఘం నాయకులు దాసరి జనార్ధన్,కాసర్ల ప్రసాదరెడ్డి, నామాల శ్రీనివాస్,రాళ్ల బండి బాపు,జయశంకర్,ఎండి సాజిత్తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ విత్తనాల పట్టివేత

**రూ 32 వేల నకిలీ విత్తనాల స్వాధీనం**

**ఇద్దరిపై కేసు నమోదు**

*చిట్యాల, జూన్ 12 ప్రభాతవార్త;*




మండలంలోని నైన్ పాక, కుమ్మరిపల్లి గ్రామాలలో పోలీసులు, వ్యవసాయ శాఖ ల ఆధ్వర్యంలో సంయుక్తంగా గురువారం విత్తన విక్రయ కేంద్రాలపై దాడులు జరిపారు. దాడుల సందర్భంగా ఇద్దరు వ్యక్తుల వద్ద ఉన్న నిషేధిత పత్తి విత్తనాలు పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన బిక్కనూరు విజయ్, నైన్ పాక గ్రామానికి చెందిన సంఘ కుమార్ అనే వ్యాపారులు తెలంగాణ రాష్ట్రంలో సేద్యానికి అనుమతి లేని ఆర్ సి ఓ టిటి 999 బిజి 5 రకం ప్యాకెట్లు 32, ది క్యాప్టెన్ పింక్ గార్డ్ 5జీ 6 ప్యాకెట్లు, అరకిలో విడి విత్తనాలను పట్టుకున్నట్లు చెప్పారు. వాటి విలువరూ 32,800లు ఉంటుందన్నారు. ఏవో శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై చర్యలు మోజు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## అధిక ఫీజుల నియంత్రించాలని ఫిర్యాదు

*భూపాలపల్లి, జూన్ 12, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రవేట్ యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నం దున నియంత్రించాలని జాతీయ మానవ హక్కుల మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ కుమారస్వామి డిమాండ్ చేశారు. గురువారం జాతీయ మానవ హక్కుల మండలి చైర్మన్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు అధిక ఫీజులను వసూలు చేయడంతో పాటు పాఠశాల సమీపంలో పాఠ్యపుస్తకాలను విక్రయాలు చేస్తు అధిక డబ్బులు గుంజుతున్నారని ఆరోపించారు. ఈ విషయంలో వెంటనే చర్య తీసుకోవాలని కోరారు. వేషాల విజయకుమార్ పాల్గొన్నారు.

## మైసమ్మ గుడిలో ఏఐటీయూసీ నాయకుల పూజలు

*భూపాలపల్లి, జూన్ 12, ప్రభాతవార్త*



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెక్రెటరీ జనరల్ కే రాజకుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుతూ భూపాల్ పల్లి ఏరియాలోని కేటీకే 5వ గని ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి ఆధ్వర్యంలో మైసమ్మ గుడిలో గురువారం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆసిఫ్ పాషా, భోగ రమేష్, దామోదర చారి, మల్లికార్జున రావు, నారాయణమూర్తి, కుమారస్వామి, రమణ, రాజేశం, శ్రీనివాస్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

# బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటుపై కేంద్రం నిర్లక్ష్యం

**-సిపిఐ రాష్ట్ర సహాయ**

**కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాస్**




*బయ్యారం,జూన్12,ప్రభాతవార్త:* బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటుపై కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం బయ్యారం మండలం సంతులాల్‌పోడ్ తండాలో గంగనబోయిన రాజు, బోడ కాంతి అధ్యక్షతన జరిగిన మహాసభకు జిల్లా కార్యదర్శి బి.విజయసారధి, రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్‌లతో కలసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా కామ్రేడ్ గుగులోతు భద్రు స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం తక్కెళ్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం బయ్యారం ఉక్కుపరిశ్రమపై నిర్లక్ష్యం వహించడంతో ఈ ప్రాంతంలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, పలువురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌లపై సుప్రింకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాలు శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరం అన్నారు. పేద ప్రజల హక్కులు, వనరుల దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్‌కౌంటర్ చేయడం సమంజసం కాదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ ప్రాతినిధ్యం ఉండేవిధంగా ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

-సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ దోపిడి, అణిచివేతకు గురవుతూ దుర్భర జీవితాన్ని గడుపుతున్న ఏజెన్సీ పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నాంది పలికి ఆదునికత వైపు నడిపించింది ఎర్రజెండానేనని, అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడి, అణచివేతలు ఉన్నంత కాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, కళింగరెడ్డి, నాదెండ్ల పద్మ, రాజు, రవి నందా, నీలావతి, మౌనిక, వీరన్న, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి

*మరిపెడ,జూన్12,ప్రభాతవార్త:*



విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయవచ్చని ఎంపిపిఎస్ సీతారాంపురం ప్రధానోపాధ్యాయుడు గుగులోతు అర్జున్ అన్నారు. గురువారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని ఎంపిపిఎస్ సీతారాంపురం పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024-25విద్యా సంవత్సరంలో విద్యార్థులు కనబర్చిన ప్రతిభ గొప్పదన్నారు. ఈ నెల 6 నుండి జరిగిన బడిబాటపై సమీక్ష నిర్వహించి ప్రభుత్వ బడులలో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై కులంకశంగా వివరించడం జరిగిందన్నారు. సీతారాంపురం సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.రామచంద్రు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, మంచి విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎ.సునీల్‌కుమార్, మంగిలాల్, మహేష్‌గౌడ్, కవిత, వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి, సందీప్‌కుమార్, సారిక, సీఆర్పి జానకిరాములు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులపై విజిలెన్స్ బృందం ఆకస్మిక తనిఖీ

*బయ్యారం,జూన్12,ప్రభాతవార్త:* బయ్యారం మండలంలోని కొత్తపేట-గంధంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మదీనా ఫర్టిలైజర్ షాప్ నందు గురువారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్‌లు, లైసెన్స్ ఇన్‌వాయిస్‌లు, ప్రిన్సిపల్స్ సర్టిఫికెట్లు, గోడౌన్లు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తదితర రికార్డులను, గోడౌన్‌లలోని స్టాక్‌లను క్షున్నంగా పరిశీలించారు. మండలంలో పలు షాపుల్లో ఆకస్మికంగా తనిఖిలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాంజీ, విజిలెన్స్ బృందం సిఐ ఎండి హన్నన్, సిబ్బంది పాల్గొన్నారు.



## భూభారతి సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

**-బయ్యారం తహశీల్దారు నాగరాజు**

*బయ్యారం,జూన్12,ప్రభాతవార్త:*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని బయ్యారం తహశీల్దారు నాగరాజు అన్నారు. మండలంలోని దర్మాపురం రెవెన్యూ పరిధిలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును పరిశీలించి రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల నుండి బయ్యారం 116, ధర్మాపురం 103 వినతులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్, ఆర్.ఐ, జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గత ఒరవడిని కొనసాగిస్తూ పది ఫలితాల్లో ప్రతిభ కనబర్చాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



గత విద్యాసంవత్సరం పదోవ తరగతి ఫలితాలను కొనసాగిస్తూ ఈ విద్యా సంవత్సరం కూడా అదే రీతిలో ఫలితాలు సాదించి జిల్లాను ప్రధమస్థానంలో కొనసాగేలా చూడాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం పండుగ వాతావరణంలో జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతిగృహాలు ప్రారంభమైయ్యాయి. పలు పాఠశాలలు, వసతిగృహాల్లో విద్యార్థులకు నోట్‌బుక్స్, టెక్స్టబుక్స్, యూనిఫాం, దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ పది ఫలితాల్లో గత ఒరవడిని కొనసాగిస్తూ 6నుండి9 తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్ధ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, సంబందిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



## జన్మదిన కానుకగా ఇల్లు కట్టించిన డాక్టర్ వివేక్

**-జేజేలు పలికిన ప్రజలు**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



ప్రజల సేవే ప్రరమావదిగా భావించే కిసాన్ పరివార్ సీఈవో, డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం హున్యతండాలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు భూక్య శ్రీకాంత్ చొరవతో నిరుపేద కుంటుంబానికి చెందిన భూక్య రవి ఇల్లు లేకపోవడంతో గత నెలలో ఇచ్చిన మాట ప్రకారం ఇంటిని నిర్మించి జన్మదినం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఈ జన్మదినం నా జీవితంలో గుర్తుండిపోయే రోజు అన్నారు. బెంజి కారు ఇచ్చిన సంతోషం లేదు కాని నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమిద్దామని ప్రజా సేవ చేయడంలో డోర్నకల్ నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు సేవలు అందిస్తానన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల విద్యార్థులతో పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలోతు శాంతికుమార్, కేలోతు సాయికుమార్, గుగులోతు సూర్యప్రకాష్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమానాయక్, కిసాన్ పరివార్ సీరోలు మండల కోఆర్డినేటర్ విష్ణునాయక్, సోమన్న, నాయకులు రవి, నరేష్, మహేష్, చంటి, యుగేందర్, శివవర్మ, సేవాలాల్, డి.వై గిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తిమోపాస్ పంపిణీ

*మహబూబాబాద్ టౌన్,జూన్12,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాలోని 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు జిల్లా మందుల కేంద్రం నుండి తిమోపాస్ ఇవ్వడం జరిగిందని డిప్యూటి డియం అండ్ హెచ్‌వోపిఓ, మలేరియా అధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్య వంటి వ్యాదులు రాకుండా తిమోపాస్‌ను మురికి గుంటలు, కాలువల్లో వేయించాలని సూచించామన్నారు. నేడు ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని, ప్రతి ఆశ కార్యకర్త డ్రైడేలో పాల్గొని 10గ్రాముల తిమోపాస్‌కు 10లీటర్ల నీరు కలిపి చల్లించాలని తద్వారా వ్యాదులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన డాక్టర్ సుధీర్, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, గోపిచంద్, ఫార్మసి ఆఫీసర్ రామారావు, డిపిఓ నిలోహన, దండ శ్రీహరి, లింగారెడ్డి, స్టాఫ్‌నర్సు భవాని, యూసఫ్ సూపర్‌వైజర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

*చిన్నగూడూరు,జూన్12,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని మండలకేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో ప్రారంభించారు. అంగన్వాడి పాఠశాలలకు విద్యార్థులను రప్పించే వినూత్న పథకం ప్రారంభించారన్నారు. ఉగ్గంపల్లి గ్రామంలో సిడిపిఓ ఎల్లమ్మ, సూపర్‌వైజర్ శ్రీలత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్వాడి టీచర్‌లు పద్మ, కళావతి, మాజీ ఎంపిటిసి ఉదయమ్మ పాల్గొన్నారు.

# పంటల మార్పిడితో అధిక దిగుబడులు : శాస్త్రవేత్త కిషోర్‌కుమార్

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

నెల్లికుదురు, జూన్ 12, (ప్రభాతవార్త)

రైతులు తాము పంటలు పండించు దుక్కుల్లో పంటల మార్పిడి చేపట్టడంతో తాము వేసుకున్న పంటల్లో అధిక దిగుబడి పొంది, రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తొడ్పడుతుందని కెవికె మల్యాల కృషి విజ్ఞానవన శాస్త్రవేత్తలు కిషోర్ కుమార్, రాంబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎండి యాస్మీన్ అధ్యక్షనత ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లోకి వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించగా, ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిధిగా మహబాద్ డివిజన్ వ్యవసాయ సంచాలకు శ్రీనివాస్, విశిష్ట అతిదులుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు కిషోర్ కుమార్, రాంబాబు పాల్గొని రైతులకు వ్యవసాయంలో రసాయన ఎరువుల వినియోగం తగ్గించుకునే పద్దతులు, పంటల మార్పిడితో చేకూరే పంట దిగుబడులు, ఆర్థిక అభివృద్ధి, భూసార పరీక్షల ఉపయోగాలు, పంటల్లో వచ్చే తెగుళ్ళు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, సేంద్రీయ వ్యవసాయం, యాజమాన్య పద్దతులపై రైతులకు క్షుణంగా అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓలు వల్లంల ప్రవీణ్, ఇస్లావత్ రవి నాయక్, అడ్డగట్ల ప్రతిభ, రాంపెల్లి చందనలతోపాటు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

# విద్యుత్‌ఘాతంతో పాడిగేదె మృతి

మరిపెడ, జూన్12, (ప్రభాతవార్త):



విద్యుదాఘాతంతో పాడిగేదె మృతిచెందిన సంఘటన మరిపెడ మున్సి పాలిటి పరిధిలోని బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని వీరబోయిన మురళికి చెందిన పాడిగేదె బుధవారం మేతకు వెళ్లగా మెత మేస్తున్న క్రమంలో గాలికి తెగిపడిన విద్యుత్ వైర్లకు తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. గేదె విలువ సుమారు రూ. 80వేలు ఉంటుందని, మురళి పేదరికంలో ఉన్నారని ప్రభుత్వం అతన్ని ఆదుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక : తహశీల్దార్ నరేష్

నెల్లికుదురు, జూన్ 12, (ప్రభాతవార్త)



మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికై, ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే లబ్దిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందచేయనున్నట్లు స్థానిక తహశీల్దార్ చంద నరేష్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే వారికి ఇసుక బారం కాకుడదనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచితంగా ఇసుకను లబ్దిదారులకు అందిస్తుందన్నారు. ఈ విషయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పూర్వ విద్యార్థులకు ఘన సన్మానం

నర్సింహులపేట, జూన్12 (ప్రభాతవార్త)



నర్సింహులపేట జిల్లా పరిషత్ పాఠశాలలో 96 97 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇటీవల కాలంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. చదువుకున్న పాఠశాలకు ఏదైనా సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో విద్యార్థులకు చల్లని మంచి నీరు త్రాగడానికి రూ. 24 వేల విలువచేసే రెండు కూల్ కంటైనర్ లను అందజేశారు. ఈ సందర్భంగా అందజేసిన పూర్వ విద్యార్థులను జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి రామ్మోహన్ రావు మరియు ఉపాధ్యాయులు కలిసి వారిని శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఎల్లారెడ్డి పూర్వ విద్యార్థులు మంద వీరన్న, ఎర్ర నరసయ్య, మంచాల వేణు తదితరులు ఉన్నారు.

# భూ భారతితో సమస్యలు పరిష్కారం

నర్సింహులపేట, జూన్12.. (ప్రభాతవార్త):



భూ భారతి తోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ రమేష్ బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి భూ భారతి రెవెన్యూ సదస్సు చివరి రోజు రైతుల సమస్యలను దరఖాస్తుల రూపంలో స్వీకరించారు. భూ సమస్యలకు సంబంధించి సుమారు 270 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. ఇబ్బందులు పడుతున్న వారి కోసమే ఈ సదస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుంటా ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

గార్ల, జూన్12 (ప్రభాతవార్త):



ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తు ఎరువుల దుకాణాలు నిర్వహించుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి హెచ్చరించారు. గురువారం మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, ఎస్సై రియాజ్‌పాషతో కలిసి స్థానిక విత్తనాలను దుకాణాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టాక్ రిజిష్టర్లను, ఇన్వాయిస్‌లు, రిజిస్ట్రేషన్ పత్రాలను, లైసెన్స్ పత్రాలను, స్టాక్ వివరాలను, స్టాక్‌బోర్డు, గోదాం, లను క్షుణ్ణంగా తనిఖీచేసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ అనుమతి లేని బిటి3 ప్రతిరకం విత్తనాలను షాపులో నిల్వచూపిన, రైతులకు అమ్మచూపిన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు విత్తనాలు అమ్మితే బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని బిల్లుపై రైతు సంతకం తప్పని సరిఅని, స్టాక్‌బోర్డు రైతుకు కనిపించే విధంగా షాపులో అమర్చాలని, స్టాక్‌బోర్డుపై ఉన్న స్టాకు రిజిష్టర్‌లో సరిపడేలా ఉండాలన్నారు. గడువుదాటిన విత్తనాలను రైతుకు అమ్మజూపితే లైసెన్స్‌లను రద్దు చేస్తామని, ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

# నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలు

గార్ల, జూన్12 (ప్రభాతవార్త):



ప్రభుత్వ పాఠశాలలో అనుభవం, అర్హతకలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని మండల విద్యాశాఖాధికారి మంకిడి వీరభద్రరావు అన్నారు. ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధి గోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులకు ఆర్థిక భారం పడకుండా ఉచితవిద్యతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందిస్తు మీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందిచడమే కాక డిజిటల్ బోర్డుల ద్వారా విద్య, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సితో బోధన జరుగుతుందన్నారు. మీపిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మీవంతుగా కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా నోట్, పాఠ్యపుస్తకాలు ఆయన చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో అమ్మఆదర్శ పాఠశాల కమిటి చైర్‌పర్సన్ ఎర్రగడ్డ సుజాత, ప్రధానోపాధ్యాయులు మోకాళ్ళ రామచంద్రు, ఉపాధ్యాయులు శివ, మధు, వీరభద్రం, రాజశేఖర్, కిషన్, మాన్సింగ్, బుచ్చా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. పూల్‌సింగ్, రూప్‌సింగ్, తల్లిదండ్రులు ప్రశాంతి, విజయ, మయూరి, రమాదేవి, వెంకటేష్, వెంకటరమణ, విద్యార్థులు, తదితరులున్నారు.

# విత్తన దుఖానాల్లో ఏడిఏ తనిఖీలు

నెల్లికుదురు, జూన్ 12, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని పలు విత్తన దుఖానాలలో మహబాద్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) శ్రీనివాస్‌రావు గురువారం స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎండి యాస్మీన్‌తో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయా దుఖానాలలోని విత్తనాలు, ఫర్టిలైజర్ నిల్వలు, విక్రయ బిల్లు బుక్కులు, స్టాక్ రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.... ప్రభుత్వ అనుమతి ఉన్న విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించి, తప్పని సరిగ్గా బిల్లులు ఇవ్వాలని సూచించారు. ఎమ్మార్పికంటే అధిక ధరలకు విక్రయిస్తే డీలర్లపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ఛలో హైద్రాబాద్ ధర్నాను విజయవంతం చేయండి : రజకసంఘం

నెల్లికుదురు, జూన్ 12, (ప్రభాతవార్త)

రజక వృత్తిదారుల ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ బకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతూ టిఆర్‌విఎస్ పిలుపులో బాగంగా ఈ నెల హైద్రాబాద్ ఇందిరాపార్కులో చేపడుతున్న ఈ నెల 17న చేపట్టె ధర్నాను విజయవంతం చేయాలని రజక మండల అధ్యక్షులు వరిపెల్లి ఉప్పలయ్య, నెల్లికుదురు పట్టణ శాఖ రజకసంఘం అధ్యక్షులు రత్నపురం యాకయ్యలు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సంబందిత కరపత్రికను రజకసంఘం ఆధ్వర్యంలో అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రజక, నాయిబ్రాహ్మణ వృత్తిదారులకు జివో నెం 2 ప్రకారం 250 యూనిట్ల ఉచిత వద్యుత్ పథకం ద్వార సుమారు 1,12,586 మందికి పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్న వృత్తిదారులు ఉపాధి పొందుతున్నారన్నారు. ఈ క్రమంలో గత సంవత్సర కాలంగా ఈ పథకం ద్వార రజకులకు 187కోట్ల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, మోడ్రన్ దోభిఘాట్లు నిర్మించాలని, వృత్తిదారులపై కరంటోల్ల వేదింపులు అపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చట్ల యాకయ్య, వరిపెల్లి శ్రీను, వెంకటేష్, మురళి, ఆర్ యాకయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.



# కలిసొచ్చిన కాలంపై రైతన్న ఆశలు

### పెరగనున్న సాగు విస్తీర్ణం
### పత్తి, మక్క పంటలసాగుకు సిద్ధం
### సేంద్రీయ సాగు పైలట్ గ్రామంగా భూపతిపేట
### ప్రయోగాత్మకంగా ఫౌండేషన్ సీడ్ సాగు
### వర్షాలు సమృద్ధిగా పడితేనే నార్లు పోయాలి

*గూడూరు, జూన్ 12, ప్రభాతవార్త*

ఏరువాక రాకతో రైతు కుటుంబాల్లో ఆనందం మొదలైంది. పైగా ఈ సంవత్సరం ఎప్పటికన్నా పది రోజులు ముందుగానే రుతుపవనాలు తెలుగు రాష్ట్రాలను తగలడం, అందుకు అనుగుణంగా వర్షాలు కురియడం ఖరీఫ్ సీజన్ సాగుపై రైతుల్లో ఆశలను రేకెత్తిస్తోంది. వాణిజ్య పంటలుగా రైతుకు కొంత ఆదాయాన్ని సమకూర్చేదిగా ఈ మధ్యకాలంలో చెపుతున్న మక్కజొన్న, పత్తి సాగుకు రైతన్నలు సిద్ధమయ్యారు కూడా. ఇటీవల కురిసిన వర్షాలతో భూమి కొంత మెత్తపడడంతో దుక్కులు దున్ని మక్క, పత్తి విత్తనాలు వేసేందుకు సమయాత్తమవుతున్నారు. ఇప్పటికే మండలంలోని వివిధ గ్రామాల్లో సుమారు నాలుగు వందల ఎకరాల్లో ఈ పంటల సాగుకు రైతులు శ్రీకారం చుట్టినట్లు అధికారిక సమాచారం. ఇదిలా ఉండగా ఈ వానాకాలం సీజన్‌లో కాలం కలిసొచ్చే విధంగా ఆశాజనకంగా కనిపిస్తుండడంతో మండలంలో ఈసారి సాగు విస్తీర్ణం కూడా పెరిగే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. మండలం మొత్తం సాగు విస్తీర్ణం 28వేల ఎకరాలు ఉండగా ఇందులో కొంతమేర వర్షాధారిక సాగుకు మాత్రమే అనుకూలంగా ఉండగా మిగిలిన కమతాలన్నీ



సాగునీటి వనరులను కలిగి ఉన్నాయి. చెరువులు, కుంటలు, వ్యవసాయబావులు, బోర్‌వెల్స్‌లతో పాటు పాకాలవాగు పరీవాహక ప్రాంతంలో వాగు నీటి ఆధారంగా పంటల సాగు చేయడానికి అనువుగా ఉంది. ఐదేళ్ల క్రితం వాగుపై నాలుగు చోట్ల చెక్‌డ్యాంలు కూడా నిర్మించడంతో ఎత్తిపోతల ద్వారా సాగునీటి వినియోగం జరుగుతున్నది. అయితే ఈ సీజన్‌లో మండల సాధారణ సాగు విస్తీర్ణంలో 13వేల ఎకరాల్లో వరి, 6వేల ఎకరాల్లో మక్కజొన్న, 6వేల ఎకరాల్లో పత్తి, 3వేల ఎకరాల్లో మిర్చి సాగు చేసే అవకాశం ఉన్నట్లు వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. ఈ అంచనా గత వానాకాలం సీజన్‌లో సాగుకన్నా ఎక్కువగా ఉంది. గత ఖరీఫ్‌లో వరి 12వేలు, మక్కజొన్న 5500, పత్తి 5వేలు, మిర్చి 5వేల ఎకరాలు సాగు చేసినట్లు వ్యవసాయ అధికారుల లెక్కలు చెపుతున్నాయి. అయితే గత వానాకలం కన్నా మిర్చి సాగు ఈసారి భారీగా తగ్గే అవకాశం ఉన్నట్లు చెపుతున్నారు. మార్కెట్‌లో మిర్చికి మద్దతు ధర రాకపోవడమే ఇందుకు కారణంగా చెపుతున్నారు. ఇక అపరాలు ఒక వేయి ఎకరాల్లో సాగయ్యే అవకాశం ఉంటుందన్నారు. మొత్తానికి ఈ సంవత్సరం వర్షాకాలంలో విస్తారంగా వానలు కురిసి వ్యవసాయసాగుకు సానుకూల పరిస్థితులున్నాయన్న ఆశలు ఉండగా సాగు సమయంలో ఎలాంటి ప్రకృతి విపత్తులు ఎదురుకాకుంటే రైతుల ఆశలు పూర్తి స్థాయిలో ఫలించే అవకాశం ఉంటుందని అంటున్నారు. అలాగే జరగాలని మనం కూడా కోరుకుందాం.

సేంద్రీయసాగు పైలట్ గ్రామంగా భూపతిపేట:

పంటల సాగులో రసాయన ఎరువుల వాడకం తగ్గించి రైతులను సేంద్రీయ ఎరువుల సాగుపై అవగాహన కలిగించే చర్యలకు వ్యవసాయశాఖ తెరలేపింది. ఇందులో భాగంగా తొలుత మండలంలోని భూపతిపేట గ్రామాన్ని పైలట్ గ్రామంగా గుర్తించి ఆ దిశగా చర్యలకు ఉపక్రమించినట్లు వ్యవసాయాధికారులు చెపుతున్నారు. ఇందుకొరకు గ్రామంలో 125 ఎకరాల్లో ప్రయోగాత్మకంగా సేంద్రీయసాగు చేపట్టనున్నారు. ఆసక్తిగల రైతులను ఈ సాగు కొరకు ఆహ్వానించి వారి సమ్మతి మేరకు సదరు భూములకు భూసార పరీక్షలు నిర్వహించి అనువైన పంటలను సూచించనున్నారు. వరి సాగుతో పాటు ఇతర ఏ పంటలనైనా సేంద్రీయ సాగు పద్దతిలో చేసేందుకు ప్రోత్సహించనున్నట్లు అధికారులు తెలిపారు. సేంద్రీయసాగు పట్ల రైతులందరికీ అవగాహన కలిగించడమే లక్ష్యంగా ఈ ప్రయోగాత్మక ప్రక్రియ చేపడుతున్నట్లు అధికారులు చెపుతున్నారు. సేంద్రీయసాగుకు అవసరమైన జీవామృతం లాంటి సాంప్రదాయ ఎరువుల తయారీకి అవసరమైన వనరులు ఏర్పాటు చేసే దిశగా కూడా చర్యలు తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ప్రయోగాత్మకంగా ఫౌండేషన్ సీడ్ సాగు:

రైతు పండించిన పంట నుండే విత్తనాలు సేకరించి మళ్లీ వాటిని రైతులకు అందించే లక్ష్యంగా ఫౌండేషన్ సీడ్ విధానాన్ని ఈ ఖరీఫ్ సీజన్ నుండి మండలంలో ప్రయోగాత్మకంగా చేపడుతున్నారు. ఇందుకు మండలంలోని 27 రెవెన్యూ గ్రామాల నుండి ఒక్కో గ్రామానికి ముగ్గురు చొప్పున అభ్యుదయ రైతులుగా గుర్తించిన రైతులకు వ్యవసాయ పరిశోధనా కేంద్రాల ద్వారా రూపొందించిన వంగడాలను అందజేసారు. మండలంలో మొత్తం 81 మంది అభ్యుదయ రైతులను గుర్తించగా మల్యాల కెవికె నుండి సరఫరా చేసిన వరి వంగడాలను (డబ్ల్యుజిఎల్-44, 1355, 1246 రకాలు) 54 మంది రైతులకు, పెసర విత్తనాలు (ఎంజిజి/385 రకం) 27 మంది రైతులకు అందజేసారు. వీటిపై సదరు రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించి సాగు పద్ధతులను వివరించారు. ప్రతి రైతు తనకున్న వ్యవసాయభూమిలో అర ఎకరంలో ఈ ఫౌండేషన్ సీడ్ సాగు చేయాల్సి ఉంటుంది. పంట చేతికందిన తర్వాత వాటినే వచ్చే సీజన్‌లో తమ గ్రామాల్లోని మిగతా రైతులకు విత్తనాలుగా అందించే ప్రక్రియ చేపట్టనున్నారు. అయితే ఫౌండేషన్ సీడ్ సాగుపై శాఖా పరంగా ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. రెగ్యులర్‌గా ఫీల్డ్ విజిట్ చేయడం, ఫీల్డ్ డేలు నిర్వహించడం జరుగుతుందని, దిగుబడి అంచనాలపై కూగా దృష్టి సారిస్తామని చెపుతున్నారు.

**సరిపడ వర్షం పడితే నార్లు పోయాలి: వ్యవసాయాధికారి మాలిక్**



వానాకాలం సాగుకు సిద్ధమవుతున్న మండలంలోని రైతాంగానికి మండల వ్యవసాయాధికారి ఎండి అబ్దుల్‌మాలిక్ ఒక సూచన చేసారు. తొలకరి వర్షాలకే తొందర పడకుండా వానలు సమృద్ధిగా కురిసినపుడే వరి నార్లు పోసుకోవడానికి రైతులు సిద్ధం కావాలని కోరారు. మండలంలో ఈ సీజన్‌లో 28వేల ఎకరాల్లో పంటల సాగు అంచనా ఉండగా అందుకు అవసరమైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు సిద్ధంగా ఉంచే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సాగు డిమాండ్‌కు అనుగుణంగా 4వేల టన్నుల యూరియా, 1500 టన్నుల డిఏపి, 1000 టన్నుల కాంప్లెక్స్ ఎరువుల అవసరాన్ని ప్రభుత్వం ముందించినట్లు తెలిపారు. యూరియా స్థానిక పిఏసిఎస్ కౌంటర్, అప్పరాజుపల్లిలోని ఓడిసిఎంఎస్ కౌంటర్లతో పాటు మండలంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను రైతులు ఆథరైజ్డ్ డీలర్ల వద్దనే ఖరీదు చేసుకొని ఖచ్చితంగా బిల్లులు తీసుకోవాలని ఎఓ రైతులకు సూచించారు. యూరియా కూడా మోతాదుకు మించి విచ్చలవిడిగా వాడవద్దన్నారు. వానాకాలం సాగు పట్ల ఎలాంటి సందేహాలు, సమస్యలు ఉన్నా ఎఇఒలను లేదా తనను కలిసి పరిష్కరించుకోవాలని కోరారు.




## అంగన్వాడీ పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభం

*గూడూరు, జూన్ 12, ప్రభాతవార్త*

అమ్మమాట-అంగన్వాడీబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించినట్లు గూడూరు ఐసిడిఎస్ సిడిపిఒ నిలోఫర్‌అజ్మీ తెలిపారు.



ఈ మేరకు గురువారం మండలంలోని కోబల్‌తండా, పాతమచ్చర్ల, మచ్చర్ల, అప్పరాజుపల్లి-1, రాములుతండా, మాన్‌సింగ్‌తండాల అంగన్వాడీ కేంద్రాలను తాను సందర్శించి కార్యక్రమాల్లో పాలు పంచుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ ప్రాథమిక విద్య, పారిశుద్యం గురించి అవగాహన కలిగించడం జరిగిందన్నారు. ర్యాలీలు నిర్వహించి పిల్లలకు పుష్పాలతో స్వాగతం పలికినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య ఇసిసిఇ వర్క్‌బుక్స్, యూనిఫామ్స్ అందజేసినట్లు తెలిపారు. హెచ్‌సిఎం కార్యక్రమం కింద ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కోడి గుడ్డు బిర్యానీ తయారు చేసి వేడివేడిగా పిల్లలకు వడ్డించినట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ప్రాంగణాల్లో పోషణ వాటికలు, న్యూట్రీ గార్డెన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆయా సెక్టార్ల సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మూడురోజుల కార్యశాల

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 12 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ జంతుశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో మూడురోజుల జాతీయ కార్యశాల "హ్యాండ్స్ ఆన్ మోలిక్యులర్ డాకింగ్ అండ్ డ్రగ్ డిస్కవరి టెక్నిక్స్" అనే అంశం పై ఈనెల 13నుంచి 15వ తేదిల మధ్య విభాగ సెమినార్ హాల్‌లో నిర్వహిస్తునట్లు, 13వ తేది మొదటి రోజు కార్యక్రమనికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా, డీన్ ఆచార్య జి.హనుమంతు, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు ఆచార్య ఈసం నారాయణ గౌరవ అతిథులుగా విచ్చేస్తారని, ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఆచార్య ఈస్తారి మామిడాల, కన్వీనర్ గా ఆచార్య వై.వెంకయ్య వ్యవహరిస్తారని విభాగ అధిపతి, మూడు రోజుల జాతీయ కార్యశాల డైరెక్టర్ ఆచార్య జి.షమిత ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామాల్లో విద్యాలయాల పునఃప్రారంభ సందడి

### టెక్స్ట్‌బుక్స్, నోట్‌బుక్స్, యూనిఫామ్స్ పంపిణి

*గూడూరు, జూన్ 12, ప్రభాతవార్త*

మండలంలోని గ్రామగ్రామాన గురువారం నూతన విద్యా సంవత్సర ప్రారంభ సందడి నెలకొంది. పండుగ వాతావరణంలో పాఠశాలలను పునఃప్రారంభం చేసారు. మండల కేంద్రంలోని హైస్కూల్, ఆశ్రమ పాఠశాలలతో పాటు మండలంలోని పిఎస్, యుపిఎస్, హైస్కూల్ ప్రాంగణాలను అందంగా అలంకరించి రంగవల్లులు వేసారు. బెలూన్లు, మామిడి తోరణాలు కట్టి విద్యార్థులకు స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు ఆప్యాయంగా విద్యార్థులను తరగతి గదుల్లోకి ఆహ్వానించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒకరోజు ముందు వరకే చాలా పాఠశాలల్లో ఆయా గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో పారిశుద్య పనులు చేపట్టి ప్రాంగణాలను శుభ్రం చేసి పెట్టారు. ఇదిలా ఉండగా ఈ విద్యాసంవత్సరానికి గాను మండలంలోని 84 పాఠశాలలకు సరఫరా చేసిన 15115 పాఠ్యపుస్తకాలను, 18 పాఠశాలల్లో 11409 నోటు బుక్స్‌ను, 2790 యూనిఫామ్స్‌ను విద్యార్థులకు గురువారమే పంపిణీ చేసారు. కొన్ని పాఠశాలల్లో ఎమ్మీఒ రవికుమార్, డిఎంఒ ఆజాద్ చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో వీటిని విద్యార్థులకు లాంఛనంగా అందేసారు. ఈ సందర్భంగా ఎమ్మీఒ మాట్లాడుతూ మండలంలో కొన్ని డిఫంక్ట్ పాఠశాలలను మినహా అన్ని పాఠశాలలను గురువారం పునఃప్రారంభించారని తెలిపారు. మండల ఇండెంట్ ప్రకారం పాఠ్యపుస్తకాలు మరో 4030 సరఫరా కావాల్సి ఉందని తెలిపారు.



## ఘనంగా డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ వివేక్ జన్మదిన వేడుకలు

గార్ల, జూన్12 ప్రభాతవార్త:



కిసాన్ పరివార్ సిఈఓ, డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ వివేక్ 47వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని బస్‌స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలో ఆయన పాల్గొని కేక్‌కట్‌చేయగా ప్రజాసంఘాల నాయకులు కేక్‌తినిపించి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదానం కార్యక్రమంను ప్రారంబించారు. ఈసందర్బంగా వివేక్ మాట్లాడుతు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజాభివృద్ధియే లక్ష్యంగా ముందుకు వెల్దామని, ఇల్లందు నియోజకవర్గంతో పాటు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కరిస్తు సేవలందిద్దామన్నారు. మున్నేరు వాగును సందర్శించి వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్రనాయకులు మాళోత్ శాంతికుమార్, కేలోత్ సాయికుమార్, గుగులోత్ సూర్యప్రకాష్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అద్యక్షులు భీమానాయక్, కిసాన్ పరివార్ సి రోల్ మండల కోఆర్డినేటర్ విష్ణునాయక్, సోమన్న, గణేష్, సంజిల్, భావ్‌సింగ్, వెంకన్న, నాయకులు భద్రు, సాయిరాం, భుక్యారవి, బోడనరేష్, మహేష్, రమేష్, యుగేందర్, ఎల్ఎస్ఓ జిల్లా అద్యక్షులు శివవర్మ, డివై గిరి, తదితరులున్నారు.

## ఖానాపురం తహసీల్దార్‌గా నంగూరి రమేష్ బాధ్యతల స్వీకరణ

ఖానాపురం, జూన్ 6, ప్రభాతవార్త



ఖానాపూర్ తహసీల్దార్‌గా నంగునూరి రమేష్ పదవి బాధ్యతలు చేపట్టారు. కలెక్టరేట్ వరంగల్ సూపరిండెంట్‌గా పనిచేస్తూ నంగునూరి రమేష్ బదిలీపై గురువారం ఉదయం ఖానాపురం తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. బుదరావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో బురావుపేట, పోచారం గ్రామాలకు సంబంధించిన రైతు భూ సమస్యపై రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇసుక పునాదిపై వెలిసిన రామప్ప అద్భుతం

### కాళేశ్వరం ప్రాజెక్టు ఎంక్వైరీ కమిషన్ చైర్మన్ పి.సి ఘోష్

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



ఇసుక పునాదిపై వెలిసిన రామప్ప దేవాలయం అద్భుతమని కాళేశ్వరం ప్రాజెక్టు ఎంక్వైరీ కమిషన్ చైర్మన్, మాజీ సుప్రీం కోర్టు న్యాయమూర్తి పి.సి ఘోష్ అన్నారు. గురువారం మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని వారు కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు ఆశీర్వచనం, ప్రసాదాలు అందజేయగా ఆలయ ఈవో బిళ్ళ శ్రీనివాస్ వారిని శాలువాతో సత్కరించారు. ఆలయ విశిష్టత ను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పురాతనమైన రామప్ప ఆలయం శిల్పకళా సంపద అద్భుతంగా ఉందని, యునెస్కో గుర్తింపు పొందిన ఆలయానికి చాలా మంది పర్యాటకులు వస్తున్నారని, ఆలయం మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. అనంతరం రామప్ప సరస్సు ను సందర్శించి ప్రకృతి అందాలను తిలకించారు. వారి వెంట ఇరిగేషన్ సిఈ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ లు జగదీష్, నారాయణ, డీఈ రవిందర్ రెడ్డి, ఏఈ జయంతి, స్థానిక తహసిల్దార్ గిరిబాబు, ఆర్ ఐ విజేందర్, సిఐ సురేష్, ఎస్సై సతీష్, పోలీసు, కోర్టు, రెవెన్యూ, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బందిలు తదితరులు ఉన్నారు.

# పేదల కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**బిఆర్ఎస్ దుష్ప్రచారం ప్రజలు నమ్మొద్దు**
**అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు**
**ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలకు పాల్పడితే సహించేది లేదు**
**ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క**

ప్రభాతవార్త ఏటూర్ నాగారం:



పేదల కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క )అన్నారు మండల కేంద్రంలోని ఐటీడీఏ గిరిజన భవన్ లో ఏటూర్ నాగారం మంగపేట కన్నాయిగూడెం మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పట్టాల పంపిణీ కార్యక్రమానికి గురువారంఆమె ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయలతో నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆమె తెలిపారు ములుగు జిల్లాలో 5 వేల ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు ఐటీడీఏ ద్వారా అదనంగా ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. జిల్లాలోమొత్తం 20000 మంది ఇందిరమ్మ ఇండ్లకుదరఖాస్తు చేసుకున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలియ చేశారు .జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి విడుత లవారీగా ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు ఇందిరమ్మ ఇండ్లపై బిఆర్ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలె వరు నమ్మవద్దని ఆమె అన్నారు 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో సంవత్సరానికి 1000 ఇండ్ల చొప్పున పేద ప్రజలకు అందించిన ములుగు జిల్లాలో పదివేల ఇండ్లు వచ్చి ఉండేవని అలా చేయకుండా ఒకేసారి 5000 ఇండ్లను మంజూరు చేస్తే ఓర్వలేకనే దుష్ప్రచారం చేస్తున్నట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అర్హులకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని , అనర్హులకు కేటాయింపు జరిగిన అవకతవకలకు పాల్పడిన సహించే లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని చిత్రమిశ్రా ఐఏఎస్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్స వడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, కన్నాయిగూడెం మాజీ జడ్పీటిసి నామకరణ చంద్ గాంధీ, జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్ , వావిలాల చిన్న ఎల్లయ్య,ముక్కెరలయ్య , అయూ బ్ ఖాన్, శివాలయం కమిటీ చైర్మన్ మదుగూరి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తిచేయాలి

**-జిల్లా కలక్టర్**
**అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్‌ను త్వరితగతిన పూర్తిచేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పో, వీరబ్రహ్మాచారిలతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద బయ్యారం మండలం నామలపాడు గ్రామంలో యుద్ధప్రాతిపదికన నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. జిల్లావ్యాప్తంగా లబ్ధిదారుల వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తిచేసి ఇందిరమ్మ కమిటీ ద్వారా గుర్తించి ఆమోదం తెలిపి పనుల ప్రతిపాదనల ప్రకారం నిధులు మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలో అర్హులైన గిరిజన, పేద బడుగు బలహీన వర్గాల నిజమైన లబ్ధిదారులు ఉన్నారని వారికి పథకం అమలులో వేగంగా చర్యలు తీసుకోవాలన్నారు. పథకం అమలులో మధ్యవర్తులు, దళారుల మాటలు నమ్మవద్దన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వ సూచనల ప్రకారం క్షేత్రస్థాయిలో స్థానిక వనరుల సేకరణ కోసం మైనింగ్, భూగర్భజలా శాఖల సమన్వయంతో కలసి సర్వే నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ సూచనల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదనరాజు, హౌజింగ్ పిడి రాజయ్య, సూపరింటెండెంట్ దామోదర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్‌లు శాంతికుమార్, నరేష్‌రెడ్డి, ఉదయ్ ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రినీ కలసిన జాతీయ అధ్యక్షుడు

భూపాలపల్లి, జూన్ 12, ప్రభాతవార్త



ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు డా. జి. సంజీవ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క హైదరాబాద్ లోని అంబేద్కర్ ప్రజా భవన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డా. సంజీవ రెడ్డి సింగరేణి బొగ్గు సంస్థలో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, ముఖ్యంగా కొత్త ఉద్యోగాల సృష్టి, లాభాల్లో వాటా ప్రకటన, మరియు డిస్మిస్ కార్మికుల సమస్యలపై గౌరవ ఉపముఖ్యమంత్రికి వివరంగా తెలిపారు. విద్యుత్ శాఖలో ఉద్యోగుల సమస్యలపైనా స్పష్టమైన దృష్టిని తీసుకువచ్చారు.ఐ ఎన్ టి యు సి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ మధ్య ఉన్న చారిత్రక బంధాన్ని కూడా ఈ సందర్భంగా వివరించారు.ఈ సమావేశం సానుకూల మరియు సౌహార్దపూర్వక వాతావరణంలో జరిగింది. ప్రతిపాదించిన అంశాలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించేందుకు ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ !! సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఐ ఎన్ టి యు సి విద్యుత్ విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీధర్, , ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నవారు.

